ఆంధ్రభూమి వారపత్రిక

ఆదివారం 18-1-1976

కాకతీయుల కుల మేమిటి?

రాజకీయ వేత్తలు, ఆర్థిక శాస్త్రవేత్తలు అగు శ్రీయన్. జి. రంగా గారు ఇటీవల "కాకతీయ నాయకులు" అను ఒక గ్రంథమును ఆంగ్లమున రచించిరి.

శ్రీమత్కాకతీయ సార్వభౌములు తెనుగు దేశమును) క్రీ. శ. 1000-1323) మూడు వందల ఇరువది మూడు సంవత్సరములు శత్రు దుర్నిరీక్షము పరిపాలించిరి. వీరి కాలమున్న తెనుగునాడు సర్వతోముఖాభివృద్ధిని సాధించినది. కాకతీయ నృపులలో మొదటి వారు చాళుక్య సామ్రాజ్యములో సామంతులుగా నుండి క్రమముగ స్వతంత్రులైరి. అందు చేతనే శాలిపేట శాసనములో కాకతిపురాధీశ్వరగు మొదటి బేతరాజు (క్రీ. శ. 1000) సామంత విష్టి వంశజుడుగా పేర్కొనబడినాడు. ఈ "సామంత విష్టివంశమును" గురించి వ్యాఖ్యానించుచూ చాళుక్య రాజ్య మంతిలి కర్మ లేక కమ్మ కృషీవలులు నుండి యే కాకతీయ నాయకుడగు మొదటి బేతరాజు సామంతన్నపుడుగా రూపొందెను, అని శ్రీరంగాగారు నెలవిచ్చిరి. మొదటి బేతరాజు కమ్మకులీనుడని చెప్పుటకు ఇప్పటి వరకు నేవిరమైన ఆధారమును లేదు. ఏ ప్రామాణిక చరిత్రజ్ఞులును ఇట్లు చెప్పలేదు. విష్టి వంశమునగా కమ్మ వంశమని చెప్పుటకు వీలులేదు. విష్టి అనువదము విశేష్యమైనచో పని, ఉద్యోగము, కూలి, కూలిలేని పని అను అర్థములు నిచ్చును. విశేషణమైనచో ఏపనిచేయువాడు అను అర్థము వచ్చును. శాలిపేట శాసనమందు బేతరాజు సామంత విష్టి వంశజుడని యున్నది. అనగా బేతరాజు సామంతత్వ కృత్యమునే అవు వంశమునకు సంబంధించినవాడు అనియే స్పష్టమగుచున్నది. కాని ఒకానొక కులమునకు సంబంధించినవాడని నిర్ధాంతీకరించుటకు వీలులేదు.

కాకతీయ సార్వభౌముల వంశావళిలో తొలిరాజుల శాసనములనుబట్టి వారు చతుర్థ వర్ణస్థులని చెప్పుట కాస్కారమున్నది. చతుర్థ వర్ణమునందు అనేక కులములున్నవి కదా! కాకతి బేతరాజు చతుర్థ వర్ణస్థుడేనచో అతడు కమ్మకులీనుడే అని చెప్పుటకు శ్రీ రంగాగారు ఎట్టు పూనుకొనిరి? కాకతి గణపతి దేవునికాలము నాటి మోటుపల్లి, పాఖాల, కాంచీపురము శాసనములందు కాకతీయులు సూర్యవంశజులగు క్షత్రియులుగ పేర్కొనబడినను కాకతీయులు మొదట చతుర్థాన్వయులే అనియు, సార్వభౌమత్వము స్వీకరించిన త్వాత, వీరు క్షత్రియులుగ వర్ణింపబడినవియు చరిత్రజ్ఞులు ఊహించిరి.

కాకతి గణపతిదేవ చక్రవర్తి అయ్యవంశోద్భవుడగు శాసనసేనానితోను, కోట సంకజాతగు బేతరాజుతోను, వివాహ సంబంధములు నెఱపి కృష్ణాతీరవాసులగు కమ్మవారి సహకారమును సంవాదించినట్లు శ్రీ రంగాగారు వచించిరి. శాసనసేనాని, బేతరాజు కమ్మకులీనులని గ్రంథకర్తగారు భావించినట్లున్నది. "కోట"యను ఒకే పేరు గల రెండు మూడు గ్రామములు తెనుగుదేశమందున్నవి. ఆ గ్రామ నామములే తమ గృహనామములుగా అనేక వర్ణములు తెనుగు నాడ గలరు. చతుర్థ వర్ణస్థులగు అనేకకులములకు సంబంధించిన వారికి కూడ "కోట"యను గృహ నామము కలదు. కావున గృహనామమును బట్టి కోట దేవ రాజు కమ్మవారని చెప్పుటకు ఎట్టి ఆధారమును లేదు. ఇక శాసనసేనాని "అయ్యరికము" అను శూర వృత్తి కలిగి "పాత్రు" అని పిలువబడు కులమునకు సంబంధించిన గ్రంథకర్త గారు భావించినట్లున్నారు. వెలమ శబ్దము కులవాచి వెలమాటి శబ్దము వెలమ వారి గృహనామము మాత్రముకాదు. ఇక వెలుగోటికబ్దము మాత్రము పద్మనాయకులలో రేచర్ల గోత్రమునకు సంబంధించిన మువ్వురి మూడు గృహనామములలో నొకటియై యున్నది. క్రీ. శ. 1475 ప్రాంతములో రాజధాని కొండవీడు కొంత రాజ్యములను యవనులు అక్రమించుకొనగా, రేచర్ల ప్రభువులు విజయనగర ప్రభువుల సామంతులైరి.' విజయనగర ప్రభువుల సామంతులైన వీరు, మహమ్మదీయులచేత నాక్రమింపబడిన "వెలుగోడు" పైకి దండెత్తి వెళ్ళి యవనులను జయింపగా విజయనగర ప్రభువులు సంతసించి, రేచర్ల నిర్వాణరాయప్పనాయనింగారికి "వెరిగొడుగు రాయవిభుడ"అనుబిరుదునిచ్చి వెలుగోడు రాజ్యమును వారికే సమర్పించిరి. వెలుగోడు అనుగ్రామము నేటి కర్నూలు ప్రాంతమున నున్నది. కొంతకాలము వెలుగోడునందుండి వీరు రాజ్యము చేయుటచేత రేచర్ల గోత్రజులలో ఒకశాఖవారైన వీరు, వెలుగోడు గృహ నామముల వారైరి. అందు చేత ఎప్పుడో కాకతీయుల కాలమునాడే వెలుగోటి గృహ నామముగలవాడండినట్లు శ్రీ రంగాగారు వ్రాయుట సరి కాదు.

వెలనాడు నాయకులకు, లెంకలకు, ప్రతాపరుద్రుడు ప్రత్యేక గౌరవ ప్రతిపత్తులు కలిగించుటచేత, ఇతర నాయకులు కుపితులైనట్లు శ్రీ రంగాగారు వచించిరి. వెలనాడు నాయకులనగా ఎవరో స్పష్టముగా ఎందును చెప్పబడలేదో? ఇతను శాతులవాడు తప్ప నాయకత్వమున కితరులు అర్హులు కారని, మానధనులు, విశ్వాసపరులు వివేక సంపన్నులు, స్వామిహితోపాధారులును గల సమ్మర్దులు పద్మనాయకులు నాయకత్వమునకు తగుదరని ప్రతాప రుద్రుడు నిర్ణయించి దెబ్బదీయుటకు గోత్రముల పద్మనాయకులు ఏలను గౌరవించి. ఏక శిలానగరమున శిలాప్రాకారమున నున్న దెబ్బదీయుటకు కొత్తదంబులు, వారి నుండునట్లుచేసి. తన రాజ్యములో కొంత భాగమును వారికి పంచిపెట్టినట్లు ఏకామనాయుడు తన 'ప్రతాపరుద్ర చరిత్రము'న స్పష్టముగ చెప్పెను. సత్యమిట్లుండగా గ్రంథకర్తగారు పద్మనాయక కుట్టము నుద్ధరించక వెలనాడు నాయకులను ప్రతాపరుద్రుడు గౌరవించెనని వ్రాయుటలో నంతరార్థమేమి?

ఉలూఘ్‌ఖాను చివరిసారి ఓరుగంటి పైకి మహాసైన్యముతో దండెత్తి వచ్చెను. కాకతి ప్రతాపరుద్రుడు బదు మాసములు మహాస్థయిర్యముతో యుద్ధమొనర్చెను. కాని యింతలో తేరాల భోజరెడ్డియను కాకతీయుల సైన్యములోని ఒక సైన్యాధిపతి ఉలూఘ్‌ఖాను నుండి పెద్దమొత్తము ధనము తీసికొని మరుసటిరోజు యుద్ధమున తాను యుద్ధము చేయక తన సైన్యముతో దూరముగ తొలగిపోవుటకుపక్షయించుకొనెను. ఇట్లు తేరాల భోజరెడ్డి పాల్పడిన కుట్రకారణముగ ఆంధ్రసైన్యము పరాజయము పొందెను. కామనమ్మిన ప్రతాపరుద్ర సార్వభౌముని కొరకు పద్మనాయకులు ప్రాణములను తెగించి తురుష్క సైన్యపు శతఘ్నుల కెదురు నిల్చి, సంకుల సమర మొనర్చినను ప్రయోజనము లేకపోయెను. తేరాల భోజరెడ్డితో సాటివచ్చు మరొకద్రోహి కలరు. అతడే గన్నమ నాయకుడు. ప్రతాపరుద్రుడు ఉలూఘ్‌ఖానుతోపాటు సమరము సాగించుచున్న సమయమున, ప్రతాపరుద్రునినే ఏకశిలా నగర పరిపాలకుడుగ నియమింపబడిన తమ గన్నమ నాయకుడు స్వామిద్రోహియై ఓరుగంటికోట ప్రధాన ద్వారమును తెరచి తురుష్క సైన్యము నాహ్వానించి స్వాగతి నెరపెను. అంతటితో మూడు వందల ఇరువది మూడు సంవత్సరములు అవిచ్ఛిన్నముగ కొనసాగిన కాకతీయాంధ్ర మహాసామ్రా

(మిగతా 4వ పేజీలో)

సత్యాన్వేషి

మహానుభావుడు! ఇప్పుడు ఒక విషయమును గుర్తుచేయుకొన వలెను. రాజకీయముగ బలమును సంపాదించుకొనుట కొరకు రాజ్యాధినేతలు భిన్న వర్ణస్థులతో వివాహ సంబంధములు నెఱపుట చరిత్రజ్ఞులు ఎరుగని విషయము కాదు. అందుచేత వివిధ్న రాజవంశముల మధ్య జరిగిన వివాహములను బట్టి కుల నిర్ణయము చేయుట సరియైన పద్ధతి కాదు.

కాకతీయులు క్రీ. శ. పదవ శతాబ్ది మొదలుకొని 1323 వరకు రాజ్య పరిపాలన సాగించిరి. ఈ వంశజులు శాసనములు శతాబ్దిక్రమముగ వెలుగులోనికి వచ్చినవి. ఇట్లే కాకతీయులను అభివర్ణించిన ప్రాచీన గ్రంథములున్నవి. వీ ఒక్క శాసనమందుగాని, గ్రంథమందుగాని, కాకతీయులు కమ్మవారని చెప్పబడలేదు. ఇదంతయు నెందులకు "కమ్మవారు అను శబ్దము ప్రాచీన గ్రంథములలో నెచ్చటను కనబడదు. క్రీ.శ పదిహేనవ శతాబ్ది చరిత్ర నేరాసనములలోను కనబడుట లేదు. అని క్రొత్త భావయ్య చౌదరిగారే వ్రాసి యుండిరి. చతుర్థ వర్ణాంతర్గత మగుకుల వాచి శబ్దముగ కమ్మవారను పదము క్రీ.శ. పదిహేనవ శతాబ్దికి పూర్వము ప్రయుక్తము కానప్పుడు పదవ శతాబ్ది యందున్న, కాకతి బేతరాజు "కమ్మవారని శ్రీ రంగాగారు చెప్పుట సమంజసముగ లేదు!

వెలమాటి నాయకులు, నెల్లూరు, కంచి, రాజమహేంద్రవరము, కొలను ప్రాంతములందు క్షీణస్థితి యందున్న చోళులతో వివాహ సంబంధములు నెఱపి, కాకతీయుల కొలువులోనికి వెలమ, లేక వెలమాటి, లేక వెలుగోటి నాయకులుగా ప్రవేశించిరని శ్రీ రంగాగారు ఒక విషయమును ప్రతిపాదించిరి. వెలమ, వెలమాటి, వెలుగోటి, శబ్దములు పర్యాయ పదములని

పిల్లలు త్వరితంగా శక్తి మరియు చేసినుకుంటారు...

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

అలసి తమదాక రదుపులపై దృష్టిని కేంద్రీకరించేందుకు కావలసిన శక్తి కలిగి ఉండేలా పిల్లలకు నిమిషాల్లో తాజాదనాన్ని ఇవ్వ మనుకూలమైన గ్లాక్సోస్-డి. తనికరమైన గ్లాక్సోస్-డిని పళ్ళ కరంలో రోజు రెండుసార్లు దానిని తీసుకోవడం. నిమిషాల్లో మీకు తిరిగి శక్తి సమకూరుతుంది.

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

పెద్దకథ

వెలుగు కోసం

"మ నాన్న కెంపుకెళ్ళారు బాబూ" అంది రమ నలుగురిల్లో పెద్దవాడితో. ఇంతలో మూడేళ్ల-ఏడేడి పిండాని తన కొత్తుల్లు చిట్టి-చిన్న రావడంతోఅన్నం తినిపించడం మొదలు పెట్టింది. "అక్కడంతా మేళాలు మోగుతుంటాయన్నారు పెళ్ళనివ్వవేంఅన్నాడు మళ్ళీ పెద్దవాడు. "రేపు చూద్దాంలే- యిప్పుడు మీ నలుగురు అన్నలుతిన్నాక చిట్టి చిన్నిరో ఆడుకోవాలి. నేను మీ దగ్గరే కూర్చుంటాను అంది రమ. వంటశాలలోకి మనుష్యులు రావడం "మహాబాగుంటాయింది. పడక కానివ్వండి"అనడం. పాత్రలు ఆటు యిటూ కదలడం, సరవరాలు అవడం అన్నీ వినిపిస్తూనే వున్నవి. రమ పిల్లలుమాత్రం మందారం పొదలోనేవున్నారు.పిల్లలకు అన్నం తినిపించి, ఎళ్ళవుల కోట్టంపైపు చిన్నిని తుకొని, అయిదుగురూ. నడిపించుకుపోయింది రమ. అక్కడ ఎవ్వరూ లేరు. ఎళ్ళవులుకూడాపొలాలకి వెళ్ళాయి. పిల్లలునలుగురూ ఆటలుమొదలెట్టారు. చిట్టి-చిన్ని నిద్రకుపక్రమించారు.

రమకు తలంతా దిమ్ముగాఉంది. తన కంటే పదిహేనేళ్ళు పెద్దవాడైన అన్న ఏడాదిక్రితం భార్య ఇనిపోతే యీరోజు మళ్ళీపెళ్లి చేసుకుంటున్నాడు. నలుగురు పిల్లల్ని పెట్టుకొని మందిదే. అందరూ వదినే వచ్చి నన్నడు తన అన్నమనుచూసి బాలా సాయిబాతి చూపించారు. మువ్వురు ఏళ్ళ నిండలేదు.ఎంతకష్టమొచ్చిందిరా అని. వదినపోయిన నెల తిరక్కుండానే యింట్లో పనివమనిషిని రాత్రిపుకూడ ఉంచేశారు. ఆంపరితో పిల్లలకులోదని! పిల్లలు నలుగురూ రమ దగ్గరే పండుపెట్టేవారు. ఆ పిల్లల్ని చూడడానికి రమ ఏడాది నిండని చిన్నిని. మూడేళ్ళ ముగింపని చిట్టిని, చూపరాగా పెట్టేది. మూడునెలలకే ముహూర్తాలు పెట్టేస్తానని ఆపిల్లల తండ్రులు అనేక మంది వచ్చారు. కాని రాంబాబు తన లక్ష్యంలోనే పైపిస్టగాఉన్న కమలను చేసుకుంటాన్నారు. అయినవాళ్ళంతా "అదేంటా, కట్నంఇచ్చి పిల్లనిస్తామంటూంటే "అని అడిగినప్పుడు "వాడం పేదపిల్ల. అని తాలి తురిపించారు. ఆ పిల్ల పేదరికంకంటేదరిద్రపుకన్యాత్వాన్ని ఉద్ధరిస్తున్న సంస్కర్తలు.

రమకు మూడేళ్ల క్రితమే పెళ్లయింది పెళ్ళిలోనే రమ ప్రక్కన కూర్చున్న పెళ్ళికొడుకుమనుమని"పిచ్చివాడుఅన్న "తలనెరసినట్టుంది" అని కూడా అనుకున్నారు. రమంత కూడుపుంటల అతగాడికి భార్యతనిపోయినప్పుడే మతి చలించిందంట. రాంబాబుకి బొత్తెడాస్తి వున్న ఒక్కగానొక్క చెల్లి పెండ్లికి వరపక్షిణపెట్టేయదలదలేదు.తనకప్పటికే ముగ్గురు పిల్లలు. నాలుగోసారి కడుపుతోవుంది భార్య ఇంకెంతమంది పుడతారో - వాళ్ళందరినీ చూసుకోవడ్డా అనే భవిష్యత్ బృహత్ ప్రణాళికకోసం, యీ సంబంధం గుట్టు తప్పుకుండాకుంటూ కుదిర్చాడు. పెద్దలు చెప్పిందిచేయడం తప్ప ఆలోచించడం తెలియని పతివ్రత రమ తాళి కట్టించుకొంది. తొలిరేయిఅత్తెడ్డుతాము ఎవరో బలవంతంగానెట్టి, గుడియ బిగిస్తే పారిపోవడానికి ఏదారిలేక వయసు పరిపక్వతలేని నిలువెడిన రమను ఆమాంతం దగ్గరకుతీసుకొన్నాడు. అలాగే పారిపోతున్న వ్యక్తిని-కారికినప్పుడు తీసుకునినావడం-లేకపోతే ఊరుకోవడం చేశాడు రాంబాబు.

రమకు భర్త అనురాగం, అభిరుచి ఏమీ తెలియదు. కనుక వచ్చినప్పుడు వళ్ళు అప్పచెప్పడం.రానప్పుడు మనగ తీసుకుపడుకోవడంచేసేది. పెండ్లయిన నలభైరోజులకు పెదకిన కనబడనంత దూరం పారిపోయాడు రమ మొగుడు. కాని అప్పటికే రమకు నెల తప్పింది. తొమ్మిదినెలలు నిండాక చిట్టిపుట్టింది. చిట్టికి పదోనెల వచ్చినప్పుడు ఎక్కడి నుండివచ్చాడో మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు. రమ మొగుడనబడే జాలీ. రమకు భయంవేసింది. చిట్టి ప్రేమంతో ఆమెకు మొగుడంటే. మగాడంటేకూడ బెదురు.అసహ్యంపుట్టింది. మొగుడొచ్చాడంటే మళ్ళీ కడుపొస్తుందేమో అని గాభరాపడింది. వదినతో అదే చెప్పింది. పిల్లతో నేను వంటగదిలోపడుకుంటానని.వధిన తట్టింది."మగాడు శ్రీనుండి కోరుకునేవి ఇంకేముంటుంది? అనలు ఆడదాని జీవితానికి సార్థకత ఏమిటో? భర్తను తృప్తిపరచడం కాకపోతే ఆ అక్కర్లణలో పడితే అతను నీదగ్గరే ఉండొచ్చు.అప్పుడింకాతనవ్వంగాఉంటుంది. పెండ్లియ్యాక పుట్టిండంటే అందవనుకొంటున్నవా అదొక గౌరవమా" అంది గుదైర్యంచేసి. రమ కిక్కుతు మనలేదు. ఆ రాత్రి ఏదో దున్నపోతు మీద పడినట్టు ఉక్కిరిబిక్కిరిఅయింది రమ.మళ్ళీ తెల్లారి తాళి యింటికింకరాలేదు, అని పదిన అన్నయ్య అనుకుంటుంటే "ఏక విరగడయింది. అదేపోతే బాగుండునినుకొంది రమ, మనస్సులో తెల్సిన దేముళ్లకంతా దణం పెట్టుకొంటూ. అతనయితే మళ్ళీరాలేదు కాని రమ వద్దనుకున్నా కడుపుమాత్రం వచ్చింది. తొమ్మిదినెలలు నిండాక మళ్ళీ చిన్ని పుట్టింది. దానికి ఏడాది దాటింది.

చిన్ని ఆరునెలల పిల్లప్పుడే వదిన అయిదోతమ్ము మూడు నెలల అవార్డన్ అయి ఎక్సామ్‌పియంలో తనిపోయింది. ఈ ఏడాది ఏవో ఆర్డరులున్నాయని ఆగాడు రాంబాబు, పెండ్లికి. పెండ్లి కూతురు కమల రమకంటే పదేళ్ళు పెద్దది. పేదరికం- కట్నాల సమస్య ఆమెకు పెండ్లికానివ్వలేదు. కమలకు రమంటే చాలాయిష్టం అప్పుడప్పుడూ కోపెలకు వెళుతూ. ఆనందులోనేవున్న రమ ఇంటికివచ్చి పోతూండేది. ఇప్పుడు కమల తనకు వదినగా యీ ఇంటికి గృహిణిగా వస్తోంది. ముందు ఎలా వుంటుందో అనుకోంది రమ.

* * *

కమల కాపరానికొచ్చింది. కొత్త మళ్ళు త్వరగానే అలవాటు పడిపోయారు పిల్లలు. రమ ఒంటరితనానికి ఒక మంచి స్నేహితురాలయిందికమల. పెండ్లి అయినాక ఉద్యోగం మానేద్దామనుకుంది కమల. కానికట్నంలేకుండా తనని మూడుముళ్ళతో ఉద్ధరించింది

(మిగతా 5వ పేజీలో)

రాజీవ

తినిపించి, ఎళ్ళవులకోట్టంపైపు చిన్నిని తుకొని, అయిదుగురూ. నడిపించుకుపోయింది రమ. అక్కడ ఎవ్వరూ లేరు. ఎళ్ళవులుకూడాపొలాలకి వెళ్ళాయి. పిల్లలునలుగురూ ఆటలుమొదలెట్టారు. చిట్టి-చిన్ని నిద్రకుపక్రమించారు.

రమకు తలంతా దిమ్ముగాఉంది. తన కంటే పదిహేనేళ్ళు పెద్దవాడైన అన్న ఏడాదిక్రితం భార్య ఇనిపోతే యీరోజు మళ్ళీపెళ్లి చేసుకుంటున్నాడు. నలుగురు పిల్లల్ని పెట్టుకొని మందిదే. అందరూ వదినే వచ్చి నన్నడు తన అన్నమనుచూసి బాలా సాయిబాతి చూపించారు. మువ్వురు ఏళ్ళ నిండలేదు.ఎంతకష్టమొచ్చిందిరా అని. వదినపోయిన నెల తిరక్కుండానే యింట్లో పనివమనిషిని రాత్రిపుకూడ ఉంచేశారు. ఆంపరితో పిల్లలకులోదని! పిల్లలు నలుగురూ రమ దగ్గరే పండుపెట్టేవారు. ఆ పిల్లల్ని చూడడానికి రమ ఏడాది నిండని చిన్నిని. మూడేళ్ళ ముగింపని చిట్టిని, చూపరాగా పెట్టేది. మూడునెలలకే ముహూర్తాలు పెట్టేస్తానని ఆపిల్లల తండ్రులు అనేక మంది వచ్చారు. కాని రాంబాబు తన లక్ష్యంలోనే పైపిస్టగాఉన్న కమలను చేసుకుంటాన్నారు. అయినవాళ్ళంతా "అదేంటా, కట్నంఇచ్చి పిల్లనిస్తామంటూంటే "అని అడిగినప్పుడు "వాడం పేదపిల్ల. అని తాలి తురిపించారు. ఆ పిల్ల పేదరికంకంటేదరిద్రపుకన్యాత్వాన్ని ఉద్ధరిస్తున్న సంస్కర్తలు.

రమకు మూడేళ్ల క్రితమే పెళ్లయింది పెళ్ళిలోనే రమ ప్రక్కన కూర్చున్న పెళ్ళికొడుకుమనుమని"పిచ్చివాడుఅన్న "తలనెరసినట్టుంది" అని కూడా అనుకున్నారు. రమంత కూడుపుంటల అతగాడికి భార్యతనిపోయినప్పుడే మతి చలించిందంట. రాంబాబుకి బొత్తెడాస్తి వున్న ఒక్కగానొక్క చెల్లి పెండ్లికి వరపక్షిణపెట్టేయదలదలేదు.తనకప్పటికే ముగ్గురు పిల్లలు. నాలుగోసారి కడుపుతోవుంది భార్య ఇంకెంతమంది పుడతారో - వాళ్ళందరినీ చూసుకోవడ్డా అనే భవిష్యత్ బృహత్ ప్రణాళికకోసం, యీ సంబంధం గుట్టు తప్పుకుండాకుంటూ కుదిర్చాడు. పెద్దలు చెప్పిందిచేయడం తప్ప ఆలోచించడం తెలియని పతివ్రత రమ తాళి కట్టించుకొంది. తొలిరేయిఅత్తెడ్డుతాము ఎవరో బలవంతంగానెట్టి, గుడియ బిగిస్తే పారిపోవడానికి ఏదారిలేక వయసు పరిపక్వతలేని నిలువెడిన రమను ఆమాంతం దగ్గరకుతీసుకొన్నాడు. అలాగే పారిపోతున్న వ్యక్తిని-కారికినప్పుడు తీసుకునినావడం-లేకపోతే ఊరుకోవడం చేశాడు రాంబాబు.

రమకు భర్త అనురాగం, అభిరుచి ఏమీ తెలియదు. కనుక వచ్చినప్పుడు వళ్ళు అప్పచెప్పడం.రానప్పుడు మనగ తీసుకుపడుకోవడంచేసేది. పెండ్లయిన నలభైరోజులకు పెదకిన కనబడనంత దూరం పారిపోయాడు రమ మొగుడు. కాని అప్పటికే రమకు నెల తప్పింది. తొమ్మిదినెలలు నిండాక చిట్టిపుట్టింది. చిట్టికి పదోనెల వచ్చినప్పుడు ఎక్కడి నుండివచ్చాడో మళ్ళీ ప్రత్యక్షమ

ప్రజలకు కళలు బోధించడంలో మ్యూజియంల పాత్ర

మనం పుట్టినది హంపీ ఎరిసదాలలోని కమలాపురంలో. విజయనగర చక్రవర్తులు తమరాణులు అలంకరణకోసం దేవతల పూజలకోసం కమలాలు పూయించేవారట మా ఊరి చెరువులో కనుకనే మా ఊరికి కమలాపురమనే పేరు వచ్చిందట. మా ఊరు పొలిమేర దాటగానే మాకు నిత్యం కనిపించే దృశ్యాలు నర్తకీమణుల వివిధ భంగిమలు చెక్కి నిర్వార్తరోరణాలు. వేలాది పెనికలు కదంతొక్కుతూ యుద్ధానికి వెళ్ళుతున్నట్టు చెక్కిని శిలాఫలకాలు. వాటి శిల్ప సౌందర్యంకాని, కళారహస్యంగానితే లియకపోయినా వాటివంక నిలబడి చూస్తూఉంటే, ఏదో అనిర్వచనీయానందం మనస్సును ముంచెత్తేది.

అక్కడి ద్వారతోరణాలు, శధిల దేవాలయ గోపురాలు, విన్నరూపాలయిన మూర్తులు, వీరగల్లులు, రాణుల స్నానాగారాలు, గజాశ్వశాలలు-ఒక్కటేమిటి నాకు ఎన్నోవిషయాలు చెబుదామని పేచిఉన్నాయాఅనిపించేది.ఉద్యాన వీరభద్రవ్వ- ఆకాశమంత పొడవెదిగిన వీరభద్రమూర్తి- విజయనగర రాజులు, ప్రజలు, వారికళల ఔన్నత్యాన్ని తెలుపడంకోసమే అంతఎత్తున ఎదిగి, నిలబడివున్నారా అనిపిస్తుండేది నాకు. ఆకాశమంతపై విరూపాక్షస్వామి దేవాలయ గోపురం, తుంగభద్రగట్టున చక్రతీర్థ సమీపాన ఏకాండగా నిలబడ్డ బృహచ్ఛిలా ఫలకంపైకిక్షింగా వాసులను అనుగ్రహించడానికా అన్నట్టు నిలబడిన రామసీతా లక్ష్మణుల ఘనోన్నత విగ్రహాలు మాత్రం నాలో భక్తావేశాన్ని కలిగించేవి. ఇది చిన్ననాటి స్థితి.

కౌమారదశలో మద్రాసులో మ్యూజియం చూడడం సంభవించింది అదృష్టవశాత్తు.అక్కడి అమరావతి గ్యాలరీలో సిద్ధార్థుని మందహాస సుందరమైన ముఖం, పెదవరకు విరిగిన విగ్రహం ఉంది. దానిముందు గంటల తరబడి నిలబడినాను. సిద్ధార్థుని ఆవేదనను, వైరాగ్యాన్ని ఆ మందహాసంలో చూడగలిగినాను. పక్కనే మహాప్రస్థానం దృశ్యం: పరినిర్వాణం నిద్రిస్తున్నాడు. ప్రక్కనే యశోధర విచ్ఛిన్నతగా కయ్యపై పడి ఉన్నది. పలెవాటు సవరించుకొని. అంతఃపురం వదలిపోతున్న సిద్ధార్థుడు. మరికొంత దూరంలో తమ్ముడితో చిక్కిశల్యమై, దీనులు, పక్క ఎముకలు కనిపించే విధంగా చిక్కిపోయిన సిద్ధార్థుడు, బుద్ధుడైన సిద్ధార్థునికి పరినిర్వాణం నివేదిస్తున్న సుజాత. మృగదావంలో తొలి సందేశం, సత్యం ప్రవచిస్తున్న బుద్ధుడు. భిక్షపాత్రధారుడని కడకు నడుస్తున్న తథాగతుడు. ఇలా ఎన్నో దృశ్యాలు.

చరిత్ర జ్ఞానం ఎంతో కొంత కలిగింది గనుక ఈ విషయాలు తెలుసుకోగలిగాను. ఆ మాత్రం చరిత్ర జ్ఞానమున్న ఎవరైనా ఈ సంగతులు

తిరుమల రామచంద్ర

గ్రహిస్తారు.

ఈ జ్ఞాన సముపార్జనకు మూలసేమిటి? కళాకారుని కౌశలం. ఒక ప్రాంతంలోని మారుమూల కళాఖండమే ప్రేక్షకునికి ఎంతో ఆనందం కలిగించినప్పుడు, కళాదాతారం, కళా దేవతన కర్తకాల అయిన మ్యూజియంను గురించి చెప్పనక్కరలేదు.

మ్యూజియం అంటే, మనకు ఏవో వచ్చిన జంతువులు, పాత తుక్కు పట్టిన వస్తువులు నిలవచేసే శాల అనే అభిప్రాయం ఎందుకో! మద్రాసుకు వెళ్ళే తెలుగు వారంతా పూర్వం మ్యూజియంను చచ్చిన కాలేజీ అని, జాయలాజికల్ పార్కును బ్రతికిన కాలేజీ అని వ్యవహరించడం ఈ దృష్టితోనే. మ్యూజియంలో బ్రతికినవేవీ ఉండకపోవడం కూడా ఈ భావాన్ని బలపరచి ఉంటుంది.

మ్యూజియంలో తిరుగుతున్నంతసేపు, పూర్వజన్మలు జ్ఞాపకం వచ్చినట్టు, పాత వారితో ముచ్చటిస్తున్నట్టు, పాత యుద్ధాలు, వైభవాలు, పతనాభ్యుదయాలు తిలకిస్తున్నట్టు, ఎవరెవరో వీరులు, తమ త్యాగాన్ని, పరాక్రమాన్ని చూపడానికి మన ముందు వేచి ఉన్నట్టు, ఏవేవో వర్ణ చిత్రాలు పాత కాలపు పన వైభవాన్ని విలాసాన్ని వికారాన్ని చూపుతున్నట్టు ఏ రాజీ వాసవ వాసనలను గుబాళిస్తున్నట్టు, కాసనాలు మన పూర్వ చరిత్రను వేనోళ్ళ చాటుతున్నట్టు తోస్తుంది. ఇంత సజీవమైన మ్యూజియం చిన్నప్పుడు ఎలా నిజానికి...

మ్యూజియం అనేపదం గ్రీక్ భాష నుండి ఉత్పన్నమయినదని. మ్యూజ్ అంటే కళా స్థానదేవతా. అలాటి దేవతల అధిష్ఠానం, నిలయం మ్యూజియమని మ్యూజియాలజీ విషయజ్ఞులవారికి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఒకవిధంగా ఈమ్యూజియంలో మన దేవాలయాలలాగ ఒక్కటుకు సకలకళలకు అధిష్ఠానాలుగా ఉండేవని మనం భావించవచ్చు. మనకు గురుకులాలు. దేవకులాలు ఉన్నాయి. ఒక విద్యార్థి తనకు కావలసిన తదువులన్నిటినీ ఆ గురుకులంలో చదువవచ్చు. గురుకులమంటే, గురువుల సమూహం. ఒక్కొక్క గురువు ఒక్కొక్క విద్యలో ఆరితేరినవాడయి ఉండేవారు. అట్లే దేవకులం కూడ. దేవతల సమూహం. ఎవరికి ఇష్టమైన దేవతను వారు కొలవవచ్చు.ఇలాటిదే మ్యూజియం.

ఈవిధంగా వివిధ విద్యలకు, కళలకు అధిష్ఠానమైన మ్యూజియంలు, తంజిష్టు పరిపాలకులైన టాలమీల కాలంలో కేవలం విచిత్ర వస్తు సంగ్రహాలయాలు కావడం, వారి వస్తు సంగ్రహాలేచ్ఛ వల్లనే. దానిమంచే అజాయబ్‌ఘర్ అనే హిందీలో వ్యవహారం ఏర్పడింది.

మనదేశంలో దేవకులాలుకాక, ప్రాచీన వస్తువుల సంగ్రహాలయాలు ఉన్నట్టు మనకు భానుని ప్రతిమానాటకం సాక్ష్యమిస్తున్నది.ప్రాచీనకాలంలో పాశ్చాత్య రాజులు, రాజన్యులు చేస్తున్నట్టే మనరాజులు, రాజన్యులుకూడ తమ వినోదంకోసం వివిధ శాలలు నిర్మించుకొనినట్టు మహాభారత, హరివంశాలలో చిత్రశాలల, ఆయుధశాలల అలంకరణ శాలల, సంగీత శాలల ప్రస్తావనలున్నాయి. కాని ఇవన్నీ ప్రజాసామాన్యం ఎన్నడు ఐతే అన్నకు చూడడానికి వీలులేదు, వారే తమ పట్టాభిషేక దినోత్సవంలోనో, వివాహాది శుభసమయాలలోనో జనానికి అంటే తమ ఆప్తులకు, తమ వైభవ స్థోరకంగా చూపించేవారు. తమ వైభవ సౌందర్య దృష్టికి, వైభవ ప్రాభవాలకు దృష్టాంతాలుగా ఉండేవి. అవస్తువుల సేకరణంకూడ ఏనిర్దిష్ట దృష్టితోగాని, పద్ధతితోగాని జరిగేదికాదు.

కనుక నేటి మన మ్యూజియాల చరిత్ర-పబ్లిక్ మ్యూజియంల చరిత్ర-18వ శతాబ్ది మధ్య అంటే 200 ఏళ్ళ నాడు ప్రారంభమైంది. ఉదయకాలనే లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియం 1753లోను, ఫ్రాన్స్‌లోని లూవర్ మ్యూజియంపంటి ఎన్నోమ్యూజియంలు ఏర్పడ్డాయి.

ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం యూరపులోను, అమెరికాలోను, ఇతర యూరోపు దేశాలలోను మ్యూజియంల చరిత్రలో నూతనయుగం ప్రారంభమైంది. కొత్త మ్యూజియంలు ఎన్నో బయలుదేరాయి. పాతమ్యూజియంల పునర్నిర్మాణం జరిగింది. అరుదయిన మ్యూజియంలు నెలకొన్నవి-స్కాండినేవియన్ దేశాలలో ఇలాటివిక్రమంగా ఇతర యూరోపియన్ దేశాలలోను వ్యాపించాయి.

మనదేశంలో ఒకవిధమైన మొదటి పబ్లిక్ మ్యూజియం బెంగాల్ ఏషియాటిక్ సొసైటీవారిది. ఇది మార్గదర్శకంగా మద్రాసు లిటరరీ సొసైటీ 1851లో ఒకమ్యూజియం స్థాపించింది. 1894లో నెల్లూరులోఏర్పడింది.సాలార్‌జంగ్ మ్యూజియం గురించి నేనుచెప్పనక్కరలేదు.

ఇరవైయవ శతాబ్దంలో ప్రజోద్యమయుగం ప్రారంభమై పురాతత్వశాఖ స్థానన అయిన ప్రారంభంలో పురాతత్వశాఖవారు వివిధ ప్రాచీన చారిత్రక స్థలాలలో మ్యూజియంలు నెలకొల్పడం, స్వాతంత్ర్యానంతరం జాతీయ మ్యూజియం నిర్మాణ ప్రణాళిక ఏర్పడడం, 1949 ఆగస్టులోరాష్ట్రపతి భవనంలో జాతీయ మ్యూజియం క్రీ.ప్రాయంగా ఏర్పడడం, కలకత్తా ఇండియన్ మ్యూజియం, సాలార్‌జంగ్ మ్యూజియం, జాతీయ మ్యూజియంలుగా శాసనంద్వారా ప్రకటించడం మ్యూజియం చరిత్ర విశేషాలు.

ఈ మ్యూజియంలు వ

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్త ప్రయోగం అంగం చిన్నది, అవసర కాలమందు అనంతృప్తి, శుక్ర నష్టము నపుంసకత్వము హెర్నియా తర్వాత బలహీనత పోయేందుకు పరిష్కారం (బుద్ధి) మాత్ర వ్యాధులు అపరేషన్ లేకుండా రండి లేదా వ్రాయండి: పోస్ట్ 551. మహాబోధి గుడి కన్న తెనాలి (ఆంధ్ర) 9-వి. శివాజీ స్ట్రీట్ మద్రాస్-17

పెళ్ళి పందిళ్ళు

అలంకరణ - విక్రయము

తుంటిపిల్లలకు పట్టు, మలబద్ధకము అజీర్తిను జలుబు కడుపునొప్పి ఉబ్బసము వంటివాధలను నివారించుటకు సరి కొని మందు అన్నిచోట్ల దొరకును. ధర 0-45 పైసలు.

PRAVIN INDIA

అమ్మకం

1. పనిచేయుచున్న స్థితిలో వున్నట్టి ఒక కమర్షియల్ వ్యాన్, పనిచేతల్లో తనిఖీ చేసుకోవచ్చును.
2. రిపేర్లకర్తాత ఉపయోగించుకొనుటకు ఏ లయిన 16 ఎమ్. ఎమ్. ఫిలిమ్ ప్రొజెక్టర్.

1వ నెంబరుకు సీల్డ్ టెండర్లు కోరబడు చున్నవి.

సంప్రదించండి;

సెక్రెటరీ

సికిందరాబాద్ క్లబ్, సికిందరాబాద్

3 రోజులపాటు

గొప్పవేలంఅమ్మకం

ఆదివారం 18-1-76 ఉదయం 10.00 గంటలు.

సోమవారం 19-1-76 మధ్యాహ్నం 3.00 గంటలు.

మంగళవారం 20-1-76 మధ్యాహ్నం 12.00 గంటలు.

ఛాండిలియన్స్, మార్బుల్ మరియు వింగాణీ ప్రతిమలు, రష్యన్ బ్రాకెట్లు మరియు కాశ్మీర్ పర్షియన్ వైగ్ రాలవంటి వివిధ రకాలుగా ఉపయోగించే అపురూపమైన గృహోపకరణ వస్తువులు.

గొప్ప అవకాశం!

వేలం జరిగే ప్రదేశం:

మదీనా ఆక్షన్ హాల్

మదీనాబిల్డింగ్ లోపల, పత్తర్ గట్టి హైదరాబాద్. ఫోను: నెం. 43077

ప్రొపరైటర్:-

మహమ్మద్ మహబూబ్ అండ్ సన్స్

వెలుగు కోసం

(8వ పేజీ తరువాయి)

నెలనెలా తనకోచ్చే జీతంకోసమేనని తెల్సుకోవడానికి కమలకు ఎక్కువ సేపుపట్టలేదు. రమ జీవితం అలా మొక్కుగానేమార్పుయియోవడం బాధగా ఉండేది. అయితోకొన్నాళ్ళలో తదుపుకి ముగింపువచ్చిన రమకు చిన్నచిన్న కతల పుస్తకాలుతెచ్చి యిచ్చేది. ఉపయం తన ఆఫీసుకి వెళ్ళేముందు వసంతా ముగిసేది. రమ పదినుండి అయిదు వరకుయిద్దరిపిల్లలలోఒంటరిగా పుస్తకాలుచదివేది సాయంత్రంకమల వచ్చేసరికిరాతివంటంతానేముగించేది కాని రాత్రిమాత్రంనిద్రపట్టేదికాదు. స్కూలునుండి వచ్చిన రాంబాబు పిల్లలు తిండి పెట్టేంతవరకే కొత్తవుద్గరు. ఆతర్వాత అత దగ్గరేఉదగరి పిల్లల్నేసుకొనిప్రక్కగదిలో పండుకొన్న రమకు వింతైన ఆలోచనలు రావటం మొదలైట్టాయి కమల నవ్వుతున్నట్లు రాంబాబు గిలిగింతలు పెడుతున్నట్లు స్వరాల వద్దుళ్ళు వినిపిస్తున్నట్లు కొత్త అనుభూతులు తనలో కలుగుతున్నాయి. ఏమిటీ ఆవేశం-ఏదో కావాలని ఆరాటం దేనికోతనను, యిదీ అని తేల్చుకోలేని సంపూర్ణతకి తనని పురోగమించేసే బెదురు. కదుపంటే భయం. మరి ఈ సంపూర్ణతదేనికి? ఏం కావాలి. ఆలోచనలతో నిద్రపట్టలేక రేయిగడుస్తోంది రమకు. చిన్న కతలతోమొదలుపెట్టిన రమ సాహిత్య పఠనమూ, చదరం మ్యూజింగ్స్, శ్రీ శుదవరం, వరకూవచ్చింది రమకు రామమోహన్‌రాయ్, వీరేశలింగంగారి కతలతో కొన్ని బెంగాలీ అనువాదాలు చదివింది. అయితే తనకి అర్థంకావిదల్లా ఒకే సమస్య. మొగుడు వచ్చే పెళ్ళి చేసుకోవచ్చు. మరి మొగుడు వుండీ లేనిపక్షే అయిన తనలాటి దౌర్భాగ్యశ్రీల గురించి ఎవరూ ప్రస్తావించ లేందెమో. శేషం పతి దౌర్బల్యంతో పోరడమే కాదు-కట్నం తేలేదని రమ జీవిని మొగుడొదిలి మూడేళ్ళయింది. వీళ్ళు కట్నం ఇవ్వేదీ లేదు. అది కాపురాని కెళ్ళేదీ లేదు. అదుదతి అడిగిన వెంటనే పీకాటకు పుస్తె ఇవ్వలేనని మొగుడొదిలేసి ఐదేళ్ళయింది. అప్పుడే "పీ తాడు తెగిందిపో" అని పెళ్ళగొట్టి నెలలోపలే మరోదాన్ని కట్టుకొన్నాడట. ఇంకా కామిని, మోహిని మరెంత మంది తర్వ ఉండీ నుంచి మెడుగని ఒంటరిగ్రతుతు పెళ్లిడీస్తున్న వాళ్ళు. వీళ్ల సమస్యకు పరిష్కార మేమిటీ? పెళ్లాముస్తు మొగాడుదాటుగా ఒకదాన్ని, పబ్లిక్‌గా, ఒకదానితో ఉంటున్నాడు. అయితే తర్వ ఇకరాడు అన్న ధృవీకరింపబడిన స్త్రీ తిరిగి సౌభాగ్యవతి ఎందుకు కాకూడదు? తనకి కోర్కెలుండవాతనకి ఓ తోడు కావాలని అక వుండదా..

* * *

రమ ఆలోచనలు ఈ విధంగా సాగిపోతున్న రోజుల్లోనే శేషగిరి వచ్చాడు. కమలకు వదనకు తమ్ముడివుతాడు శేషగిరి. అతను ఓ ఏజెన్సీలో పంతులు. వేసవికి శలవుల్లో "కాస్త మా రమను ఏదోక్లాసు పరీక్షకు తయారు చేయగలవా!"అని రాసిందట కమల. 'చేస్తాను' అని రాయకుండానే చేయడానికి వచ్చాడు శేషగిరి. ఊర్లో అతనికి భార్య, ముగ్గురు పిల్లలట. వచ్చినరోజు నుండి రమను 'వదిన గారూ' అని పిలవడం మొదలు పెట్టాడు. ఎత్తుకెత్తు-లావుకిలావు-అర్ధ గాడిదలా ఉన్న శేషగిరి, పిల్లలాన్న తనని 'వదినగారూ' అని సంబోధించడం ఎబ్బెట్టుగా తోచింది రమకు. అయిన వరిన అల్లునే వుంది మరి. సరిపెట్టుకొంది. కమల దగ్గరున్నప్పుడంతా ఒకటే తన భార్య గురించి చెప్పేవాడు; జానేదో అవరప్రపరాజ్యుడనన్నట్లు. తన భార్యంటే తనకు విపరీతమైన ప్రేమ ఉన్నట్లు వారి అన్యోన్యతను తన్మయత్వంలో వివరించేవాడు రమ ముఖం మాడిపోయేది. సంసారంలో పడుపుడు స్త్రీ అంత అన్యాయంగా వుంటారా-తను అలా వుండలేక పోయిందే-అన్నట్లుగా కమల వెంటనే అతని మాటలు త్రుంచి."కాస్త ఆ ఇంగ్లీషు చెప్పు శేషగిరీ!" అంటూ పుస్తకం ముందుకు నడిపేది. అనుభవమున్న కమల, శేషగిరి చెప్పే ఈ తన సంసార ప్రేమ కబుర్లన్నీ కేవలం రమను రెచ్చగొట్టడానికేనని అనుమానం రాకున్న రమ పుస్తకపఠనంలోనప్పుడు స్థబ్దగా అయింది. ఆమెలో విరక్తత చిచ్చుపెట్టింది. రాగమయిగాకాక విరాగిని అయింది. ఆమెను ఇలాంటి మాటలు కదలిస్తాయని అతనికి తెలుసు. కమల ఆ విషయం గ్రహించిన రాంబాబు, కమలను ఎక్కువసేపు రమతో గడవనిచ్చేవాడుకాదు. అందుకతోడు కమలకు నెల తప్పింది. తొలిపారి కనక వాంతులతో, నిలువెల్లా బద్ధకంతో ఎక్కువసేపు నిద్రపోయేది.

ఆ విధంగా తన సంసారం ప్రేమాయణంతో మొదలుపెట్టాడు శేషగిరి పాఠాలు. నెలరోజుల్లో ఇంగ్లీషులో రెండు పాఠాలు కాజేడుగాని. రమ ప్రేమ కతలు తదవడం ఎక్కువ అయింది. శేషగిరి తరచు రమ అందాన్ని పొగడడం మొదలుపెట్టాడు రమలో ఒక విధమైన కసిబయలుదేరింది అర్ధరాత్రి నిద్రాచి పొట్టు పెట్టుకుంటూంటే నిజంగా తను అందగత్తె అనిపించేది. ఒకసారి తనుపెట్టుకున్న ఒక్కరాయి ముక్కు పుల్లకూడా ఎంతో బాగుందన్నాడు. ఆ మాటన్నప్పుడు సూర్యం గుర్తొచ్చాడు రమకు. తనతో అయిదేళ్ల అయిదోక్లాసు దాకా చదువుకొన్నాడు సూర్యం. తనకి పదేళ్ళు అతనికి పన్నెండేళ్ళు. క్లాసులో అంతమంది పిల్లలున్నా సూర్యం అంటే అభిమానం పుండేది రమకు. రమ అంటే సూర్యంకూడా అంతే. రమకు ఏదో ఏమి పట్టాక ముక్కు కుట్టించారు. ఆ కాడి కెట్టుకొని స్కూల్ కెళ్ళిన రమను చూసి

అంటూ ముక్కు పట్టుకున్నాడు సూర్యం. తనకు కండ్లంట నీళ్లొచ్చాయి. ఇంతకాలం తర్వాత తనకు సూర్యం జ్ఞాపకం రావడం. అతన్ని మర్చిపోలేక పోవడం విచిత్రంగా ఉంది రమకు. తనలోతానే నవ్వుకొంది. ఆ ఆపకాశం జారవిడుచుకోలేదు. శేషగిరి. "మీరెప్పుడూ అలాగే నవ్వుతూవుండాలి వదినగారూ-అలావుండేచూశాండీ. మీముఖంఎంత అందంగా మెరిసిపోతోంది!"అన్నాడు.

"మీ భార్య చాలా అందంగా ఉంటుందా?" అంది అమాయకంగా రమ. "నేను తీసుకొస్తా నుండండి చూద్దురుగాని" అంటూ ఆదేరోజు వాళ్లింటికి వెళ్లాడు శేషగిరి.

రాత్రి ముసుమామవు వేళకి భార్యతో దిగాడు శేషగిరి. కమలకు ఆరోగ్యం సరిగా లేనందున, రాంబాబు అప్పటికే పనకతట్లు చేరడంతో, వాళ్లకి భోజనాలు పెట్టి "మా రమతో మాట్లాడండి!" అంటూ లోపలికి వెళ్లిపోయింది కమల. పిల్లలు అయుగునే పండుకొన్నారు. రమ మంచం ఒక్కటే ఖాళీగా వుంది. మంచమెక్కంగానే ఆ సంగతి గుర్తుకొచ్చి ఎందుకొన్నదో చటుక్కున లేచి. "మీరీ మంచంమీద పడుకోండి. నేను పిల్లల దగ్గర పడుకుంటా" అంది రమ, కాని రమమాట పూర్తిచేయకుండానే శేషగిరి భార్య ప్రేమల "వరవాలేదక్కా, మనమంతా పడుకోవచ్చు" అంటూ రమ చేయి గుంజి తను ప్రక్క చేరింది. రమ ప్రాణాలు గుటగుట మన్నాయి. మగాడిని క్రింద పండేసి యీ ఆడాళ్ళిద్దరమూ మంచం మీదనా - ఆదరిపోయింది రమ. ఆ బాధ లేకుండా శేషగిరి లుంగీ కట్టుకొచ్చి అమ్మయ్య అంటూ రమకూ భార్యకు మధ్య జారబడ్డాడు. రమ అదుపుతప్పిన గుండెను దిక్కుబట్టుకొని శేషగిరి. "మీ తమ్ముడిలాంటి వాడినండీ. మీ రలా పడుకోవచ్చు. మీ ప్రేమ పుండిగా అన్నాడు. రమకు నోట మాట కరువయింది. అంతా వింతగా-విచిత్రంగా అసహజతంగాపుంది. అసలో ఆలోచనలు కందిరీగల్లా పొడుస్తున్నాయి. ప్రమిల శేషగిరి ఏవో నవ్వుతూ గుసగుసలాడుతున్నారు. రెండు నిమిషాలకే శేషగిరి చేయి రమ చేతిమీదుగా వాతి దగ్గరకు వచ్చింది. జాగ్రత్తతో అసహ్యంతో చివాలున లేచికూచి రమ. వెనుదిరగకుండా పిల్లల దగ్గర తిన్నే పండుకొంది. ఆ మరుదినాడు మాడిన ముఖంతో "రాత్రి ఏ రూపం లోనైనా మీ మనసు కష్టపెట్టితే క్షమించండి." అంటూ నమస్కారంపెట్టి ప్రమిలను తీసుకొని బయల్దేరాడు శేషగిరి. రమకంతా కంపరంగావుంది. శేషగిరి ప్రవర్తన అయోమయంగావుంది. వదినగారూ అంటూ, తమ్ముడిలాటి వాడినంటూ, యీ పిచ్చి చేష్టలేమిటీ? పుట్టిన స్పర్శలేని రమ వయసు పెద్దవి ఆ చేతులకు రెద గొట్టాలిడి. దగ్గరయితే అనుకుపించేవాడా-కాడా! భార్యే ప్రక్కనే వుంటగా అలా చేశాడంటే తనలా ఎందుకు ప్రవర్తిస్తాడు. పెళ్లాం ప్రమిలాండగా దానికే కొప్పెక్కించని కోకం అనుకోవాలనా? రమ ఎటూ తేల్చుకోలేక కడుపులో దాచుకోలేక కమలతో చెప్పేసింది. కమల కేవలం వదినగానే కాకతన ఆత్మీయురాలైంది తన బాధ్రతను గురించి ఆలోచించే ఒకే ఒక శ్రేయోభిలాషికూడ. "ఇలా ఎందుకు జరిగిందంటావ్" అంది చివరికి. రమ కమలతో. "నేను అతని స్వభావం కనిపెట్టాను. రమ! అయినా ఇంత మందిలోఉన్న పీకి పోరవ తీసుకోడు అనుకున్నాను. నే చూస్తాలే. అంది కమల. ఓదార్పుగా. మూడు రోజులకు మళ్ళీ శేషగిరి వచ్చాడు. కమల బాబుగా పిలిచి "ఏమిటీ శేషగిరి మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనిపుందా ఏం అంది నవుకుంటూ." ఇచ్చే బాబ్బుంటే తనూ చేసుకోవాలికోం అన్నాడు తనూ నవ్వుతూ. రాటు తేలిన మనిషి. బాగా అనుభవం ఉంది. మాటల్లో జవాబు చెప్పించడం కష్టం. నూటిగానేఅడుగు దామనుకొంది కమల.

(మిగతా వచ్చేవారం)

మ్యూజియంల పాత్ర

(8వ పేజీ తరువాయి)

ఉన్నాయి.

నిన్నయ "సతుల వారితంబులగు నూతులు నూరిటింకంటె" ఒకనడబావి మేలని, అలాటి నడబావులు నూరిటికంటె ఒక్క క్రతువు గొప్పదని అలాటి క్రతువులు నూరిటికంటె ఒక సుతుడు మేలని, అలాటి నూరుమంది సుతులకంటె ఒక సూనృతవాక్యము మేలు అని అన్నాడు. అలాగే నూరు మాటలకన్నా ఒక ప్రేక్షణం గొప్పది. ప్రేక్షణకమంటే చూడదగినది. నాటకమైనా, నృత్యమైనా, శిల్పమైనా, చిత్రమైనా నూరుమాటలు చెప్పలేని దానిని తక్కుగా చూపిన ఒక వస్తువు చెబుతుంది, అందులోను జనసామాన్యానికి కళను బోధించడానికి ప్రేక్షణకంటంటి సాధనం మరొకటిలేదు. మ్యూజియం కూడ ప్రేక్షణకం వంటిదే. సామాన్య ప్రేక్షణకంకాదు. మహాప్రేక్షణకం.

కళా సంప్రదాయం తెలియడానికి మ్యూజియమంత మహత్తర స్థానం మరొకటిలేదు. ఆయావర్తిత స్థలాల ప్రాంతాలలో మనం ఒక కళాస్వరూపమే చూడగలం. మ్యూజియంలో వివిధ కళావస్తువులు సంగ్రహింపబడి ఉంటాయి గనుక వాటిని చరిత్రగతిలో అవపూర్వగా తెలుసుకోవచ్చు.

మనకు స్పష్టంగా తెలిసిన కళ బౌద్ధకాలపుకళ, భారత రామాయణాలలోనేగాక సప్తశతిపంటి అతి ప్రాచీన కవితలలో చిత్ర శిల్ప విషయాలు మొదలైనవాటి ప్రస్తావన ఉన్నా, వాటి కళా సంప్రదాయమేమిటో తెలియదు కాని, అప్పటికే బౌద్ధ పౌరాణిక కళల సమ్మేళనం జరిగింది గనుక, అది అప్పటికి భారతీయ సంప్రదాయకళ అని అంటాను.

ఈ సంప్రదాయంలో జీరాడే వల్లెవాటులోని రేఖలు, చక్కని చిలుకలు, ఎతికట్టిన కేశపాశ పద్ధతులు, దెదరి చూచే మృగ సముదాయం తంగినుల అంతఃపుర కాంతల హొయలు, ఇవన్నీ ప్రజలకు అప్పటి భారతీయ కళా సంప్రదాయాన్ని ఎంతో చక్కగా బోధిస్తాయి.

అజంతా కళాసంప్రదాయం ఆగ్నేయానియాకే ఒరవడి పెట్టింది. శ్రీలంకలోని సిగిరియా అసంప్రదాయాన్ని పుణికి పుచ్చుకొంది. అజంతా చిత్రాలలోని చీరకట్టు సింగారాలు, కేశాలంకరణలు, ప్రసాధన విధానాలు జనానికి కళామయ జీవితాన్ని బోధిస్తాయి. అజంతాలో వెలుగునీడల ఛాయలు రాకపోలేదు. నమూల దృక్కోణమన్నా, పార్శ్వ దృక్కోణానికే ప్రాధాన్యమిచ్చిన మన కళాకారులు రేఖలకు. దిట్టంగా వర్ణ లేపనానికిఎక్కువ విలువ నిచ్చారే గాని, వెలుగునీడలకు ప్రాధాన్యమివ్వలేదు.

రేఖను ఆచార్యుడు, రూపాన్ని కళాప్రియుడు, అలంకరణను స్త్రీ అ, రంగును ప్రజాసామాన్యం ఇష్టపడుతుందని విష్ణుధర్మోత్తరకారుడు అంటాడు. కళాకారుని కౌశలమంతా రేఖతో వ్యక్తమవుతుంది. విశాలమైన వర్ణం, వర్ణసంయోగం జనం కనులకు విందుగా ఉంటుంది, తర్వాత రూపం చూస్తాడు. తర్వాతగాని రేఖ విన్యాసంలోని విలాసం పై దృష్టిపోదు. పోయినా, దానిని గ్రహించలేడు.

అజంతాకు ముందు, అకాంలోను దేవతలు, మహాపురుషులు మన కళాకారుని లక్ష్యమయినందున కళ శాశ్వతం చేయడం వచ్చేతరాలవారికి భద్రంగా అందివ్వడమూ అతని ఉద్దేశం గనుక, గుహలు, కొండలు; పెద్దగండ శిలలు కళాద్రవ్యాలయాయి అప్పటికే, అకాలంలోనే రాజ ప్రాసాదాలలోకి ధనవంతుల విలాస గృహాలలోకి పిదోహపంలో కళ ప్రవేశించింది. శాశ్వతత్వానికి క్రమేపి అలం తగ్గింది. చిత్రపటాలు, చిత్రపటాలు సిద్ధమయాయి. రాజనుబట్టి, ప్రాంతాన్నిబట్టి కళాసంప్రదాయం మారింది; శైలిమారింది; రాజులు గద్దె దిగిన కొద్దీ ప్రజల జీవితం విస్తృతమైన జానపదకళ, పెద్దమొత్తపు చిత్ర లేఖనాదులు విస్తరించడం మొదలైంది. అయాప్రాంతాల పాలకుల పద్ధతులను బట్టి, రాజస్థానీ సంప్రదాయం, మన్ము శైలి, కంగ్రశైలి, విజయనగరశైలి, నాయక రాజులశైలి, మొగలీశైలి, మొదలైన శైలులు ఏర్పడ్డాయి.

ఇంతగా పెక్కుపాయలుగా పారిన కళాశైలులు ఒక్క చోట చూడగల స్థలం మ్యూజియం తప్ప మరొకటి కాదు. కనుక మ్యూజియం కళాలక్ష్మికి రెండవ విశ్రామస్థలం ప్రజలు-కళాభిరుచిగల ప్రజలు-కళలను సులభంగా గ్రహించి జీవితాన్ని కళామయం చేసుకొనడానికి. ముందుతరాలవారిని సభ్యులుగా, సహృదయులుగా చేయడానికి కళను ఆకళింపుకొనడానికి. కళను సోపయోగంగాను ప్రజోపయోగంగాను చేసుకొనడానికి విశాలాశ్యసన, పునశ్యసన మంటి రాజు మ్యూజియంలు.

ఎవరు తమాటను ప్రచారంచేశారో కాని, మ్యూజియం-విద్యా సరస్వతికి కళాధారతికి విలాసభవనమైన మ్యూజియం-నిజంగానే సకల లలిత కళలకు స్థయంబోధక విశ్వవిద్యాలయమైంది. ఈవిశ్వవిద్యాలయంలో ప్రవేశించండి ఇక్కడ చిత్ర, మూర్తులతోపాటు వివరణ పత్రాలు, మార్గదర్శకుల్ఖండాలు పేరు సకలం బోధిస్తాయి. వినోదం కోసం వెళ్ళినవారు వినోదంతోపాటు విజ్ఞానంతో-విజ్ఞాన కరంతో - మెరిసే కళ్ళతో, నవ్వే మనస్సుతో ఉత్సాహం చిందే మేదతో తిరిగివస్తారు.

(సాలార్‌జంగ్ మ్యూజియం వారోత్సవంలో జనవరి 11న డాక్టర్ ఎస్. రమేశన్ అధ్యక్షతన జరిగిన గోష్ఠిలో మ్యూజియంలపట్ల ప్రజాసామ్యదృష్టితో జరిపిన వ్యాసం.)

వలెంటరీ డిస్క్లోషర్ పథకం

ఇంతవరకు ప్రకటించని ఆదాయము, సంపదను స్వచ్ఛందంగా ప్రకటించేవారు. ఆదాయము, సంపదను ప్రకటించిన 30 రోజుల లోగా ఈ క్రింద తనబరచిన మేరకు 1985 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బాండ్లలో 5 3/4 శాతం పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది.

ప్రకటించినమొత్తం	బాండలో పెటవలసినది
ఆదాయము	ప్రకటించిన ఆదాయంలో 5%
సంపద	ప్రకటించిన నికర సంపదలో 2.5%

ఈ క్రింద తనబరచిన ఫారంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ కార్యాలయంలోగాని, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలోగాని, ప్రభుత్వ ఖజానా కార్యకలాపాలు కొనసాగిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ బ్యాంకుల్లో ఏ శాఖలో అయినా దరఖాస్తు చేయవచ్చు.

దరఖాస్తు ఫారము

× నేను/మేము.....1985వ సంవత్సరపు

(పెద్ద అక్షరాలలో పూర్తి పేరు (ర్లు)

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 5 3/4 శాతం రేటుగల బాండ్లలో పెట్టుబడి పెట్టేందుకు ఇందు వెంట నగదు/చెక్కు/డ్రాఫ్టులను రు.....పంపుతున్నాను (ము). బాండ్లు వాటిమీద అర్ధసంవత్సర వడ్డీని ఈ క్రింద ఇచ్చిన వా/మా అడ్రసుకు పంపవలసినది.

పంపిన ఈ మొత్తం 1975 వలెంటరీ డిస్క్లోషర్ ఆఫ్ ఇన్‌కమ్ అండ్ వెల్త్ ఆర్డినెన్స్ ప్రకారం నేను/మేము ప్రకటించిన ఆదాయంలో 5 శాతం మరియు/లేదా నికర సంపదలో 2 1/2 శాతం.

సంతకం.....

తేదీ..... పూర్తి పేరు.....

జారీ చేసినవారు: చిరునామా.....

డైరెక్టర్ ఆఫ్ ఇన్స్పెక్షన్

(పబ్లికేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్, న్యూఢిల్లీ.

(Dem 75/545)

ఉ చి త ం!

అద్భుతమైన 12 బహుమతులు!

ఎగ్జిబిషన్‌లో గోపామహాల్ గేటువద్ద గల మా స్టాలులో

ప్రతి 100 గ్రా. ప్యాకెట్

లాసా టీ

లంసా టీ

కొనుగోలుపై వింత బహుమతులు!

LAMSA CHOCOLATE TEA

కొత్త రికార్డులు

* ముత్యాలముగ్గు సంభాషణలు (ఇ పి)

* పోలీ సంభాషణలు (అదనం) ఇ పి

* దేవదాసు (పాతది) ఎల్ పి

ఇంగ్లీషు, హిందీ, తెలుగు ఇతర భాషలలో రికార్డులు కొత్త స్టాకు

అన్ని రకాల రేడియోలు, ట్రాన్సిస్టర్లు, స్టీరియోస్

అన్ని రకాల స్టీరియోలు, టేపురికార్డర్లు, ట్రాన్సిస్టర్లు

40 సంవత్సరాల అనుభవంగల మెకానిక్‌లచే సర్వీసుచేయబడును.

GS

GUDDI sound and music

PHILIPS

హెడ్డాఫీసు: కల్పలత, సూపర్‌బజార్, నాంపల్లి, హైదరాబాద్, ఫోన్: 45245

బ్రాంచిఆఫీసు: లేడీహైదరీక్లబ్‌ఎదుట, బషీర్‌బాగ్, హైదరాబాద్, ఫోన్: 38805

ప్రతి ఆదివారం షాపు తెరచివుంటుంది.

నగరానికి టెలివిజన్ బనియన్లు వచ్చాయి!

వాణ్యత, సరైన సైజుకు అడగండి.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని గోపామహాల్ గేటువద్దవున్న మా స్టాల్ నెం. 458-459లో

TELEVISION BANIANS

వి చ్చే యం డి

రు. 25/- ప్రతి కొనుగోలుపైన ఒక ఉచిత బహుమతి కూపన్ యివ్వబడును.

ఆకర్షణీయమైన 25 బహుమతులుగలవు.

రేడియో, కుక్కర్, వాల్ క్లాక్

డ్రా తేది. 11-2-76 ఉదయం 11 గంటలు

అతి సరసమైన ధరలు

ఉత్పత్తిచేయువారు:

ఫెయిర్‌డీల్ నిట్టర్స్

పోస్టుబాక్స్ నెం: 300, తిరుపూర్-2

జ్ఞాపకముంచుకోండి

టెలివిజన్ బనియన్లు, చడ్డీలు

(Nisan & Sons)

ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 25-1-1976

కాకతీయుల కుల మేమిటి?

(గతవారం తరువాయి)

రేచర్ల సింగమ నాయకునివంటి నాయకులు దేవగిరి నాయకులతో స్నేహసంబంధములు కలిసి క్రొత్త కాకతీయ నాయకులను [ప్రోలయ, కాపయ నాయకులను] అంగీకరించుటకు బహిరంగముగ ఉత్సాహముచూపె రి. ప్రోలయ, కాపయనాయకులతో కలిసి ఢిల్లీ సుల్తానుపై వ్యతిరేకించుట వీరికంతగా రుచించి యుండి యుండక పోవచ్చును. అని శ్రీ రంగాగారు తమ గ్రంథమున 70వ పుటలో వారిని వారి వాక్యములనుబట్టి ఢిల్లీ సుల్తానునకు వ్యతిరేకముగ తెనుగునాటనాగిన స్వాతంత్ర్య సంగ్రామమున రేచర్ల సింగమ నాయకాదులు పాల్గొనుటకు ఇష్టపడలేదని స్పష్టముగదా! మరల శ్రీ రంగాగారే 99వ పుటలోస్వాతంత్ర్య సముద్ధరణ కార్యక్రమములో, ఆదే నాయకులు వారి కుమారులను (సింగమ నాయకుడు అతని సుతులను) సమంజస సహకారము నందజేసిన వారయ్యారు. తిరిగి పూర్వస్థితికి తిరోగమించుట కోదనియను అని రచించిరి. ఈ వాక్యములను బట్టి సింగమ నాయకుడు అతని సుతులును స్వాతంత్ర్య సంగ్రామమున తమ సహకారమునందజేసినట్లు చెప్పడి యగుచున్నది. ఇట్లు పరస్పర విరుద్ధాంశములను శ్రీ రంగాగారు ఎందులకు రచించిరో తెలియుటలేదు. శ్రీ రంగాగారి స్వచనన వ్యామోహము సంగతి అట్లుండనిండు. సింగమ నాయకుడు అతని సుతులును, మునూరి నాయకులతో కలిసియే స్వాతంత్ర్య సంగ్రామమునపాల్గొనినట్లు చరిత్రజ్ఞులెల్లరును అంగీకరించియే యుండిరి. రేచర్ల సింగమ నాయకాదులు కాకతీయ దేవగిరి నాయకులను స్నేహమున్నట్లు గ్రంథకర్త గారు రచించుటకు ఎట్టి ఆధారమును లేదు.

రేచర్ల గోత్రజులగు వద్మ నాయకులు కాకతీయ రుద్రుని కాలమునుండియు స్వామి భక్తి పరాయణులై కాకతీయాంధ్ర సామ్రాజ్యమునకు పట్టగొమ్మలై విలసిల్లిన వారలే! రేచర్ల దామానాయకుడు, ప్రసాదిత్య నాయకుడు రుద్రమదేవి కాలమున కాకతీయ సేనాధిపతులై దేవగిరి యాదవ సైన్యమును తిరోగమింప జేసి కాకతీయ రాజ్య స్థాపన కార్య, రాయ ప్రతాపరుద్రుడు మహోన్నత, విరుదాంచితులైరి. దామానాయని పుత్రుడగు వెన్నమ నాయకుడు కాకతి ప్రతాపరుద్రుని రాజ్యముపై దండెత్తి వచ్చిన మొట్టమొదటి తురుష్క సైన్యమును క్రీ. శ. 1303 లో ఓరుగల్లు వద్ద నిర్జించి పైచెను వెన్నమ నాయకుని కుమారుడే ఎర దామా నాయకుడు. ఎరదామా నాయకుడు పంచ పాండ్యులను జయించి ప్రతాపరుద్రునిచే గౌరవింపు బడెను. ఈ మహావీరుని కుమారుడే రేచర్ల సింగమ నాయకుడు. అనేక యుద్ధములందు తనకు విజయములను చేకూర్చి పెట్టినందులకు కాకతి ప్రతాపరుద్రుడు రేచర్ల సింగమ నాయకునకు ఎదురిచ్చి పరమ బిరుదు గౌరవించెను. అందు చేతనే మొదటి సింగమ నాయకుని అతిత వరాల సింగమ నాయకుడందురు. ప్రతాపరుద్రుడు ఉలూఘ్ ఖానతో చివరిసారి జరిగించిన ఓరుగంటిసంగ్రామమున క్రీ. శ. 1323 లో ప్రతాపరుద్రుని పక్షమున నిలచి, పోరాడిన మహావీరుడు ఈ సింగమ నాయకుడు. రేచాల లోజరెడ్డి, గన్నమ నాయకులు చేసిన స్వామిద్రోహము కారణముగ నవలక్షిదుర్గరాధీశుడగు ప్రతాప రుద్రుడు పరాజితుడు అగుట గాంచి సింగమనాయకుడు దుఃఖించెను

ప్రతాపరుద్రుని ఆనంతరము ఢిల్లీ సుల్తాను సైన్యములు తెనుగు దేశమును సర్వనాశనము చేయుట చూచి సింగమనాయకుడు దురవిల్లి ప్రోలయ నాయక కాపయ నాయకుల ఆధిపత్యమున సాగిన స్వాతంత్ర్య సంగ్రామమున పాల్గొని, తెలంగాణా ప్రాంతము ఢిల్లీ సుల్తాను చేవల నుండి విముక్తమగుటకు విశిష్టమైన పాత్రను వహించెను. తెనుగుప్రజలకు స్వాతంత్ర్యము సిద్ధించిన తర్వాత సింగమ నాయకుడు తన పిత్రువైన మహాస్థానమైన పిల్లల మర్రి ప్రాంతమును పరిపాలింప కొడగెను. దేశస్వాతంత్ర్య సముద్ధరణ కార్యక్రమమున పాల్గొనిన నాయకుల అదర్శమును విడచిపెట్టి, సమష్టిబాధ్యతను మఱచి, దూరదృష్టి లేనివాడై కాపయ నాయకుడు, క్రీ. శ. 1347 లో అల్లాఉద్దీన్ హసన్ షా బహమనీ రాజ్యమును స్థాపించుటకు సహాయము చేసెను. ఇట్లు అల్లా ఉద్దీన్ హసన్ షాతో వెళ్ళుచు వెళ్ళి నాయకు నందించిన కాపయ నాయకునిపై సింగమ నాయకునకు విశ్వాసము సడలినది. ఇది యిబ్బందిగా అల్లాఉద్దీన్ హసన్ షా మిత్రద్రోహియై క్రీ. శ. 1350లో కాపయనాయకునిపైకి దండెత్తి వెళ్లి అతనిని ఓడించివైచెను. కాపయ నాయకుడు కొనసదుర్గమును బహమనీ సుల్తానునకు సమర్పించి సంధిచేసికొని కప్పము కట్టుట కంగీకరించెను. ఇట్లు బహమనీ సుల్తానునకు కప్పముకట్టుట కంగీకరించిన కాపయ నాయకుని చేతిలో తెనుగు దేశమునకు భద్రత లేదనిసింగమనాయకుడు గ్రహించెను. బహమనీ సుల్తాను మరల వింకొక పర్యాయము కాపయ నాయకుని రాజ్యముపైకి దండెత్తి వెళ్లి కాపయను ఓడించి, దేవాలయములను ధ్వంసముచేసి, గ్రామములను తగులబెట్టి తెనుగుదేశము నల్లకల్లోల మొనర్చెను. ఇట్లు బహమనీ సుల్తాను క్రమముగా తెనుగు దేశములోనికి చొచ్చుకొని వచ్చుటను గ్రహించి భద్రత కొరకు సింగమ నాయకుడు తన రాజ్యమును దిట్ట పరచుకొను ప్రయత్నమందు నిమగ్నుడయ్యెను. ఈ సందర్భమునే కృష్ణా, తుంగభద్రానదుల మధ్య ప్రాంతమందలి సింగమ నాయకుడు యుద్ధముచేయవలసి వచ్చెను. సింగమ నాయకుడు ఆ యుద్ధమునందు విముక్తుడనియున్న సమయముకంటే కాపయ నాయకుడు దండెత్తి వెళ్లి సింగమ నాయకుని రాజ్యములోని పిల్లలమర్రి ప్రాంతము నాక్రమించుకొనెను. కృష్ణా తుంగభద్రానదుల మధ్యప్రాంతమును ఆయించిన అనంతరము, రేచర్ల సింగమ నాయకుడు, కాపయ నాయకుని జయించి తన పిల్లలమర్రి ప్రాంతమును తిరిగి వశముచేసికొనెను. ఈ యుద్ధానంతరము అల్లిపల్లి సంగ్రామము తలెత్తించినది. రేచర్ల సింగమ నాయకుని పౌత్రుడగు చింతపల్లి సింగమ నాయకుని చంద్రవంశపు క్షత్రియులు అల్లిపల్లి కోటలో బందించి వైచిరి. అందుచు రేచర్ల సింగమ నాయకుడు తన పౌత్రుడిని విడిపించుటకై అల్లిపల్లి కోటను ముట్టడించెను. ఈ అల్లిపల్లి యుద్ధమున సింగమ నాయకునికి వ్యతిరేకముగా కాపయనాయకుని సామంతులు, కొంతమంది రెడ్డి నాయకులును, అల్లిపల్లి క్షత్రియుల పక్షమున చేరిపోరాడిరి. కాని క్షత్రియులు సింగమ నాయకుని ఓడించకపోవుట మాత్రమేకాక రేచర్ల సింగమ నాయకుని పారిపోనిచిరి. అది గ్రహించి సింగమ నాయకుని కుమారులగు అనపోత, మాదయ నాయకులు విజృంభించి చంద్రవంశపు క్షత్రియులను నిర్జించి, వారి రక్షణలో తమ తండ్రికి తర్పణములు చేసిరి. పిల్లలమర్రి విషయమున కాపయ నాయకుడు ఇంతకు పూర్వమే రేచర్లవారిచే ఓడింపబడియున్నను, తన సామంతులను అల్లిపల్లి యుద్ధమున రేచర్ల నాయకులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పంపెను. ఇట్లు పరోక్షముగా తనను నాశనముచేయుటకు కాపయ నాయకుడు ప్రయత్నించుచున్నట్లు అనపోత, మాదా నాయకులు గ్రహించి, రాచకొండ మొదలగు తమ రాజ్యములోని దుర్గములను బలపర్చుకొని, మహాసైన్య సమేతులై ఓరుగంటిపైకి దండెత్తిరి. ఓరుగంటిలో నమీపమునందున్న భీమవరమునకడ క్రీ. శ. 1363 లో జరిగిన మహా

(మిగతా పేజీలో)

సత్యాన్వేషి

తుడందురు. ప్రతాపరుద్రుడు ఉలూఘ్ ఖానతో చివరిసారి జరిగించిన ఓరుగంటిసంగ్రామమున క్రీ. శ. 1323 లో ప్రతాపరుద్రుని పక్షమున నిలచి, పోరాడిన మహావీరుడు ఈ సింగమ నాయకుడు. రేచాల లోజరెడ్డి, గన్నమ నాయకులు చేసిన స్వామిద్రోహము కారణముగ నవలక్షిదుర్గరాధీశుడగు ప్రతాప రుద్రుడు పరాజితుడు అగుట గాంచి సింగమనాయకుడు దుఃఖించెను

ప్రతాపరుద్రుని ఆనంతరము ఢిల్లీ సుల్తాను సైన్యములు తెనుగు దేశమును సర్వనాశనము చేయుట చూచి సింగమనాయకుడు దురవిల్లి ప్రోలయ నాయక కాపయ నాయకుల ఆధిపత్యమున సాగిన స్వాతంత్ర్య సంగ్రామమున పాల్గొని, తెలంగాణా ప్రాంతము ఢిల్లీ సుల్తాను చేవల నుండి విముక్తమగుటకు విశిష్టమైన పాత్రను వహించెను. తెనుగుప్రజలకు స్వాతంత్ర్యము సిద్ధించిన తర్వాత సింగమ నాయకుడు తన పిత్రువైన మహాస్థానమైన పిల్లల మర్రి ప్రాంతమును పరిపాలింప కొడగెను. దేశస్వాతంత్ర్య సముద్ధరణ కార్యక్రమమున పాల్గొనిన నాయకుల ఆదర్శమును విడచిపెట్టి, సమష్టిబాధ్యతను మఱచి, దూరదృష్టి లేనివాడై కాపయ నాయకుడు, క్రీ. శ. 1347 లో అల్లాఉద్దీన్ హసన్ షా బహమనీ రాజ్యమును స్థాపించుటకు సహాయము చేసెను. ఇట్లు అల్లా ఉద్దీన్ హసన్ షాతో వెళ్ళుచు వెళ్ళి నాయకు నందించిన కాపయ నాయకునిపై సింగమ నాయకునకు విశ్వాసము సడలినది. ఇది యిబ్బందిగా అల్లాఉద్దీన్ హసన్ షా మిత్రద్రోహియై క్రీ. శ. 1350లో కాపయనాయకునిపైకి దండెత్తి వెళ్లి అతనిని ఓడించివైచెను. కాపయ నాయకుడు కొనసదుర్గమును బహమనీ సుల్తానునకు సమర్పించి సంధిచేసికొని కప్పము కట్టుట కంగీకరించెను. ఇట్లు బహమనీ సుల్తానునకు కప్పముకట్టుట కంగీకరించిన కాపయ నాయకుని చేతిలో తెనుగు దేశమునకు భద్రత లేదనిసింగమనాయకుడు గ్రహించెను. బహమనీ సుల్తాను మరల వింకొక పర్యాయము కాపయ నాయకుని రాజ్యముపైకి దండెత్తి వెళ్లి కాపయను ఓడించి, దేవాలయములను ధ్వంసముచేసి, గ్రామములను తగులబెట్టి తెనుగుదేశము నల్లకల్లోల మొనర్చెను. ఇట్లు బహమనీ సుల్తాను క్రమముగా తెనుగు దేశములోనికి చొచ్చుకొని వచ్చుటను గ్రహించి భద్రత కొరకు సింగమ నాయకుడు తన రాజ్యమును దిట్ట పరచుకొను ప్రయత్నమందు నిమగ్నుడయ్యెను. ఈ సందర్భమునే కృష్ణా, తుంగభద్రానదుల మధ్య ప్రాంతమునందలి సింగమ నాయకుడు యుద్ధముచేయవలసి వచ్చెను. సింగమ నాయకుడు ఆ యుద్ధమునందు విముక్తుడనియున్న సమయముకంటే కాపయ నాయకుడు దండెత్తి వెళ్లి సింగమ నాయకుని రాజ్యములోని పిల్లలమర్రి ప్రాంతమును నాక్రమించుకొనెను. కృష్ణా తుంగభద్రానదుల మధ్యప్రాంతమును ఆయించిన అనంతరము, రేచర్ల సింగమ నాయకుడు, కాపయ నాయకుని జయించి తన పిల్లలమర్రి ప్రాంతమును తిరిగి వశముచేసికొనెను. ఈ యుద్ధానంతరము అల్లిపల్లి సంగ్రామము తలెత్తినది. రేచర్ల సింగమ నాయకుని పౌత్రుడగు చింతపల్లి సింగమ నాయకుని చంద్రవంశపు క్షత్రియులు అల్లిపల్లి కోటలో బందించి వైచిరి. అందుచు రేచర్ల సింగమ నాయకుడు తన పౌత్రుడిని విడిపించుటకై అల్లిపల్లి కోటను ముట్టడించెను. ఈ అల్లిపల్లి యుద్ధమున సింగమ నాయకునికి వ్యతిరేకముగా కాపయనాయకుని సామంతులు, కొంతమంది రెడ్డి నాయకులును, అల్లిపల్లి క్షత్రియుల పక్షమున చేరిపోరాడిరి. కాని క్షత్రియులు సింగమ నాయకుని ఓడించకపోవుట మాత్రమేకాక రేచర్ల సింగమ నాయకుని పారిపోనిచిరి. అది గ్రహించి సింగమ నాయకుని కుమారులగు అనపోత, మాదయ నాయకులు విజృంభించి చంద్రవంశపు క్షత్రియులను నిర్జించి, వారి రక్షణలో తమ తండ్రికి తర్పణములు చేసిరి. పిల్లలమర్రి విషయమున కాపయ నాయకుడు ఇంతకు పూర్వమే రేచర్లవారిచే ఓడింపబడియున్నను, తన సామంతులను అల్లిపల్లి యుద్ధమున రేచర్ల నాయకులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పంపెను. ఇట్లు పరోక్షముగా తనను నాశనముచేయుటకు కాపయ నాయకుడు ప్రయత్నించుచున్నట్లు అనపోత, మాదా నాయకులు గ్రహించి, రాచకొండ మొదలగు తమ రాజ్యములోని దుర్గములను బలపర్చుకొని, మహాసైన్య సమేతులై ఓరుగంటిపైకి దండెత్తిరి. ఓరుగంటిలో నమీపమునందున్న భీమవరమునకడ క్రీ. శ. 1363 లో జరిగిన మహా

(మిగతా పేజీలో)

రాష్ట్రంలో ప్రదర్శనశాలల నిర్మాణం

మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం అతి ముఖ్యం. అయితే, అతని జీవితాన్ని అర్థవంతం చేయడానికి ఇవి మాత్రమే చాలవు. ఈ మూడు అవసరాలు మనిషిని ఒక జీవిగా వుంచేందుకు ఉపకరిస్తాయి. మనిషి ఇతర జీవులకంటె ఉన్నతమైన జాతి. ఇతర ప్రాణులకు లేని అలోచనా శక్తి మనిషికి వున్నది. కాబట్టి మానసికమైన పోషణ ఆనందం కూడ మనిషికి అవసరం. మానవ జాతి ఏర్పడిన నాటినుండి ఇట్టి ఆనందం కోసం అన్వేషణ సాగుతూనేవున్నది.

ఒకనాడు వినోదం కోసం, ఉదరపోషణ కోసం ఉద్యానం కోసం మనిషి ఏర్పరచుకున్న మార్గాలు అతని జీవితంలో ఒక భాగమయ్యాయి. అవి వినోద కళలుగా పెంపొందాయి. ఈ కళలు మనిషికి సంతోషాన్ని ఆనందాన్ని కలిగిస్తాయి. అంతేకాదు అతనిలో మానవతా గుణాలను పెంపొందిస్తాయి. అతని మానసిక వికాసానికి తోడ్పడం చేస్తాయి. అతడు జీవితాన్ని అర్థవంతం చేసుకునేందుకు తగు మార్గం చూపుతాయి.

ఈ వినోదకళలను ప్రపంచంలోని అన్ని జాతులు అనేకరీతులుగా వర్ధిల్ల చేసుకున్నాయి. భాషలు వేరైనా, సంస్కృతులు వేరైనా, సంప్రదాయాలు వేరైనా ఈ కళారూపాలు ఆ ఆయా జాతులకు అతీతమైవుండటం వాటిలోని ప్రత్యేకత. ఒకరి కళా రూపాలు మరొకరిని తన్మయంతా ఆనందపరచ గలవు. సంగీతం, నృత్యం, నాటకం వంటి శిష్ట కళారూపాలు కాలగతిలో అన్ని దేశాలలోను ఒకక్రమరూపాన్ని సంతరించుకున్నాయి. వీటితో పాటు జానపద కళారూపాలనుకూడ అన్ని దేశాలు భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నాయి.

ఈ వినోద కళలు ప్రధానంగా బృందపరంగా వర్ధిస్తాయి. సామూహికంగా వీటిని ఆనందించడం జరుగుతుంది. కళలు వ్యక్తిగతంగావికాసం పొందినవాటి ప్రదర్శన మాత్రం పరిపాటి సాధారణంగా పలువురి సమక్షంలో వుంటుంది. ఈ ప్రదర్శనకు ఒక స్థలం అవసరం. ఇందుకుగాను రంగస్థలికలు. ప్రదర్శనశాలలు, నాటక మందిరాలు నిర్మాణమయ్యాయి.

భారతదేశం కళల కు పుట్టినిల్లు 'నాట్యశాస్త్రం' మొదలైన గ్రంథాలు రంగస్థలం గురించి సమగ్రంగా వివరిస్తున్నాయి. దేశంలో అన్ని ప్రాంతాలలోను అనేకమైన కళారూపాలు అభివృద్ధి చెందాయి.

తెలుగుజాతి సంస్కృతి సంపన్నమైనది. త్యాగరాజు తమ రచనల ద్వారా కర్ణాటక సంగీతానికి ఎనలేని సేవచేశారు. కూచిపూడి నృత్యం ప్రపంచ ఖ్యాతినార్జించింది. ఐశ్వర్యరామన నాటకం నరసింహారావువంటి మహానటులు పుట్టినగడ్డ ఇది. ఇక్కడ అనేకమైన జానపదకళలు విలసిల్లాయి. తోలుబొమ్మలు, హరికథ, బుర్రకథ, ఎంటి కళారూపాలు ప్రసిద్ధిగాంచాయి.

ఈ కళలన్నీ ఎంతగానో ప్రజల అభిరుచిమానాలు పొందాయి. ప్రజలను విజ్ఞానవంతులను చేశాయి. వినోద పరచాయి.

ఈనాడు తెలుగు సీమలో అనేకమైన నాటక సమాజాలు ఏర్పడ్డాయి. ప్రజలలో నాటకాభిమానం పెంపొందింది. వారిలో నవచైతన్యంకలిగింది దీనికితోడు రంగస్థలం నిర్వహించవలసిన పాత్ర స్వరూపం మారింది. శ్రేయోరాజ్య నిర్మాణం కోసం సాగుతున్న కృషిలో నాటకరంగం ముఖ్య పాత్రవహించవలసి వున్నది. ప్రజాస్వామ్య విధానంలో ప్రజలు ముఖ్యులు తలపించినవారు. కాబట్టి ప్రజలకు విజ్ఞానవంతులను చేయాలి. వినోద పరచాలి.

ఈ నాడు తెలుగు సీమలో అనేకమైన నాటక సమాజాలు ఏర్పడ్డాయి. ప్రజలలో నాటకాభిమానం పెంపొందింది. వారిలో నవచైతన్యంకలిగింది దీనికితోడు రంగస్థలం నిర్వహించవలసిన పాత్ర స్వరూపం మారింది. శ్రేయోరాజ్య నిర్మాణం కోసం సాగుతున్న కృషిలో నాటకరంగం ముఖ్య పాత్రవహించవలసి వున్నది. ప్రజాస్వామ్య విధానంలో ప్రజలు ముఖ్యులు తలపించినవారు. కాబట్టి ప్రజలకు విజ్ఞానవంతులను చేయాలి. వినోద పరచాలి.

పిడతల రంగారెడ్డి

ఆర్థిక సమాచార శాఖ మంత్రి

మైన స్థానం వహిస్తారు. వారి చైతన్యవంతులను చేయడం కళాకారుల బాధ్యత దేశ ప్రగతికి కళాకారులు చేయూతనివ్వాలి. అందుకు కళాకారులకు అన్ని సదుపాయాలు సమకూర్చడం అవసరం.

సదుపాయాలున్నా లేకున్నా కళాకారులు తమ కళా విద్యాలను ఇతోధికంగా నిర్వహిస్తూనే వున్నారు.

స్వరాజ్య సాధనలో రంగస్థల కళలు గురుతరమైన పాత్ర వహించిన సంగతి విస్మరించరాదు అటు తరువాత కూడ కళాకారులు వివిధమైన రీతులలో ప్రజాసేవ చేస్తున్నారు రంగస్థల కళలు శక్తివంతమైన జీవి. ప్రజలకు వాటిపై అభిరుచిమానాలు ఏమాత్రం తగ్గలేదు. ఈ నాటికీ పేరొందిన నటీనటులు 'కురుక్షేత్రం' వంటి నాటకం ప్రదర్శిస్తే ప్రేక్షకులు అసంఖ్యాకంగా వస్తున్నారు. నాటక ప్రదర్శనకు ఉత్సాహంతో సమాజాలు అనేకం వున్నాయి. కాని ప్రదర్శనకు అనుకూలమైన రంగస్థల భవనాలులేవు ఎంతోసామాజిక చైతన్యాన్ని కలిగించవలసిన తూరంగస్థల కళలు అభివృద్ధి చెందాలంటే ప్రదర్శన శాలలు ఎంతో అవసరం. ముఖ్యపట్టణాలలో ఈనాడు ప్రదర్శనలు గ్రంథాలయ భవనాలలోను సాహిత్య సంస్థలలోను, కళాశాలల అవరణలోను జరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై సంగ్రహించి వివిధ ప్రాంతాలలో ప్రదర్శనశాలలు నిర్మించేందుకు ప్రత్యేక కృషిచేస్తున్నది. నాటకం, నృత్యం, సంగీతం వంటి రంగస్థల కళలు ప్రదర్శించడానికి అనువుగా వుండే, ఆధునిక ప్రదర్శనశాలలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం ప్రకారం జిల్లా కేంద్రాలలోను ఇతర ముఖ్యమైన పట్టణాలలోను, రాజధానిలోను అన్ని హంగులు గల ప్రదర్శనశాలలు నిర్మించడం జరుగుతుంది. జిల్లాలందు జేర్పాటయ్యే ఒక్కొక్క ప్రదర్శనశాల అంచనా వ్యయం 10 లక్షల రూపాయలు రాజధానిలో తలపెట్టిన ప్రదర్శన శాలకు కాగల వ్యయం 80 లక్షల రూపాయలు.

రాష్ట్రంలో ఎక్కువైన సరే ప్రదర్శనశాలకు అయ్యే వ్యయంలో సగభాగం పౌరుల అభివృద్ధి సంస్థ భరిస్తుంది. మిగిలిన దానిలోసగం అంటే మొత్తం వ్యయంలో 25 శాతం తిరుమలా తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయం అందజేస్తుంది. కాగా మిగిలిన నాలుగో వంతు వ్యయానికి గాను అయ్యే ధనాన్ని ప్రజలు భరించవలసి వుంటుంది. ఇప్పటికే ఈ ప్రదర్శన శాలల నిర్మాణానికి విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, ఒంగోలు, చిత్తూరు, కర్నూలు, విశాఖపట్నం, వరంగల్-ఈ ఎనిమిది చోట్ల స్థల నిర్ణయం కూడా జరిగింది. వీటిలో కడపలో ప్రదర్శన శాలల నిర్మాణం ఈ ఆర్థికసంవత్సరంలోనే ప్రారంభం కాగలదని ఆశిస్తున్నాం.

నిర్మాణం పూర్తిఅయిన మీదట నాటినిర్వహణ బాధ్యత స్థానికులకే అప్పగించబడుతుంది. ప్రతిచోట ఒక నిర్వహణ సంఘం ఏర్పాటవుతుంది. దీనికి డిస్ట్రిక్ట్ కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు. దీనిలో ప్రభుత్వ ప్రతినిధులు అడుగుదు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతినిధులు ముగ్గురు స్థానిక ప్రజాప్రతినిధులు సభ్యులు ఉంటారు. ఈ సభ్యులందరు స్థానికులే.

రాజధానిలో అన్ని సదుపాయాలు గల ప్రదర్శనశాల "రవీంద్రభారతి" పక్కనే ఉన్నది. దీనికితోడు మరొక ప్రదర్శనశాల వుండడం ఎంతయినా అవసరం. ప్రజలు సమకూర్చవలసిన 7 లక్షల రూపాయల నిధిని సేకరించేందుకుగాను రెవల్లిక్ దినంనాడు హైదరాబాద్ నిజాంకళాశాలఅవరణలో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్వర్యాన సినీతారల సాంస్కృతిక ప్రదర్శన ఒకటి ఏర్పాటుయింది. సంగీత చిత్ర కళాకారులు పెక్కుమంది తమ సహాయ సహకారాలందిస్తున్నారు

ఈ ప్రదర్శనశాలల నిర్మాణం పూర్తిఅయినప్పుడు రాష్ట్రంలో రంగస్థల కళల అభివృద్ధికి ఇతోధికమైన కోహరం చేకూరుతుంది. రాష్ట్ర ప్రజలందరు ఈ రంగస్థల భవనాల నిర్మాణ కార్యక్రమానికు జయప్రదం చేయగలరని విశ్వసిస్తున్నాను.

పెద్దకథ

వెలుగు కోసం

కన్నీరు తుడిచింది కమల.

ఓ గంటకు రాంబాబు మెల్లమెల్లగా వచ్చాడు. "ఈఇంట్లో ప్రతి కదలిక కష్టంగా ఉంది. చీచీ మరీ పానికోళ్ళలా తయారయింది. పరువు మర్యాద అంతా మంటలు కలిసిపోయింది" అన్నాడు తలపట్టుకుంటూన్నాడు. "ఏం జరిగిందండీ" అంటే నిలుగుతూ కమల." ఏం జరిగిందా! పదోక్లాసు పెలిగిట్టినానని పిలిపించాడు." దానికి తడువు అబ్బుడ్డా దాని దాడే తిన్నగా ఉంటే ఆ పిలిగి ఎట్లా వుంటేర్ ! నిజేపంలాంటి వాడు అలా మతిచెడి లోకంమీద పడిపోతాడా! అనిహ్యంగా అరిచాడు రాంబాబు. "అబ్బ జరిగిందేమిటో" కాస్త విసుక్కొంది కమల "అసలు నీతోనే మాయింటికొచ్చాక్కడం మొదలయింది. పెళ్ళి పెడాకులు కాకుండా ఏడ్చి చస్తున్నావని ఆలిపడి నడుపుకొస్తున్నాన్ని చేసుకొన్నాను. నీలాగా ఇవ్వోగాలు లేనివాళ్ళకు సమాన హక్కులు అడ్డుపడాలంటున్నా మొగుడూ సంసారం గుల్ల - మట్టి ఉంటాయి దీన్నికూడా నీలాగే తయారు చేయాలనుకొన్నావ్. ఆ శేషగిరిగాడు నడిరోడ్డుమీద "నీ చెల్లి ఈ నెల్లాళ్ళ నాలో కాపురంలాడు వ్యభిచారంచేసింది పోనీ చేసుకుందామంటే పెళ్ళాడ్డు అంది' అంటున్నాడు. ఇంకా ఈ జర్మకి ఎన్నిదినాలో అంటూ ప్రపంచం అంతా తన నెత్తి మీదే ఉన్నట్లు ఏడుపుకొనాలేదు. కమల గుండెల్లో పగులుతున్న అన్ని పర్వతాలను గుప్పెగా దాటుకుంటూ దీనంగా "తోందర ఎదొద్దు" అన్నట్లు రమ వంకచూచి శక్తి గలిలోకి వెళ్ళింది.

కండ్లుమూసుకొన్న రమకుమారుడు కనిపించాడు. ఎన్నో ఏళ్ళు ఎన్నో ఊసులు చెప్పుకున్నాం. మన స్నేహం నిజంగా ప్రేమేనని ఇప్పుడనిపిస్తుంది. నాకు వెళ్ళేముందు, పుట్టుమడి మీద నమ్మకం లేదు సూర్యం. కాని ఈ నా ఏని పిల్లలకోసం నాకు జీవించాలనిపుంది. ఈ దరిద్రపు సమాజంలో బ్రతికి ఒక మగుడి రక్షణ అవసరముంది. అలా అవసరమయినప్పుడు "నేను నీ వాన్ని" అని నిర్భయంగా

రాజీవ

అనగలవా సూర్యం! "కన్నీళ్ల అర్థం నీకు-నీకు నీవూ ఈ సమాజంలో మగవాడివే. నీదానిగా చూసుకోవు గాని, నడుగుగారి ముందు ఒప్పుకోలేవు. అయినా నాయా అర్థంతితో మనకు తెలియకుండానే. గుండెలో ఎవరంగా గూడుకట్టుకొన్న ఈ భావం కూడా పుట్టుకొచ్చి మంటుందేమో. యిలాగే ఉండాం సూర్యం. స్నేహితులుగా-చూరగా-ఎప్పటికీ యిలాగే." కిటికీ తెర మధ్య పీకటి ఎంత దట్టంగా. నల్లగా ఉందీ తెలియలేదు రమకు.

ఆ ఊర్లో సుబ్బిశెట్టి దుకాణం తప్ప ఎట్టి వీధులున్నాయో - ఎక్కడెక్కడ ఏవి దుకాణాలున్నాయో తెలియదు రమకు. ఆ దుకాణం కూడ వాళ్ళింటికి పశువులకొట్టానికి మధ్యలో వుంది. పశువులకు నీళ్ళు పెట్టడానికి పాలు పితకడానికి వెళ్ళవస్తున్నప్పుడు-వస్తున్నప్పుడు సుబ్బిశెట్టి 'బాగున్నావా రమా' అనేవాడు. అప్పుడు దుకాణంలో ఎవరున్నా తెల్సినవాళ్ళ రాంబాబు చెల్లికాదూ-మొగుడికి విడాకిస్తు పడిలేసిందంటగా"అనిచెప్పుకునేవాళ్ళు. ఆరోజు కొట్టానికి పోతూవస్తూంటే "ఇటురా రమా. ఐ అన్న పొదల సంచి ఈడనే పెట్టిండు. పట్టు పో. అని పిలిచాడు. అటు కదిలింది రమ. "మనూరి ఎం. ఎల్. ఎ గారు మాదవ్ రెడ్డిగారూ" అన్నాడు శెట్టి. దుకాణంలో పెద్ద కుర్చీలో అరడజను మంది ఉన్న వ్యక్తిని చూపింది ఆవాడు శెట్టి. రమకు ఎక్కడలేని గుబులు మొదలయ్యింది. ఆ పెద్ద యా పరిచయాలు-పిల్లలు నమస్కారాలు తెలియదు. పదిహేనేళ్ళు వచ్చే వరకూ "అడుదానికి ఆడి బుద్ధొద్దు. యిటు తిరగొద్దు." అనే ఉండాడు. పెద్దయింది. మొగుడొదిలిన దురదృష్టవంతురాలిలో యింట్లో వాళ్ళకు. సమాజానికి తనకు కానే దూరం జరిగిమాల యిరుక్కుపోయింది. అయినా కమల వచ్చాక తనలో బాలా మార్పు వచ్చింది. ఆలోచించగలుగుతోంది. కాలంలో మారుతున్న నాగరికత కొంచెం కొంచెం అర్థమవుతుంది. "నమస్తే సంచిప్పండి" అంది రమ. "ఇంత బర్డేండి" అంటూనేచేయిపట్టి తన్నపై పుగుంతారు మాదవరెడ్డి. తూలి అతనిమీద పడబోతూ కెవ్వున అరచింది రమ. దుకాణంలో ఆడుగుపెడుతున్న ఓ పెద్దమనిషిదగ్గర తప్పనై పుగుంతార

ఉ చి త ం!

అద్భుతమైన 12 బహుమతులు!

ఎగ్జిబిషన్‌లో గోపామహాల్ గేటునిద్ద గల మా స్టాలులో

ప్రతి 100 గ్రా. ప్యాకెట్.

లాసా టీ

లంసా టీ

కొనుగోలుపై వింత బహుమతులు!

హెచ్.టి.సి. డీసిల్ పంప్ సెట్

సమర్థవంతంగా నీటిని తోడటానికి సర్వోత్తమమైన సాధనం



ISI:1601

ఐ.ఎస్.ఐ. వారి నాణ్యత ఏహ్నాంగలది. 5 హా.ప. ఇంజన్‌తో సహా

5 హా.వ. ఎయిర్ కూల్డ్
6.5 హా.వ. వాటర్ కూల్డ్
మరియు 5/6.5 రేడియేటర్ కూల్డ్ ఇంజన్ కూడా లభిస్తుంది.

డీలర్‌షిప్‌కోసం హెచ్.టి.సి. డీసిల్ ఇంజన్ ప్రై. లి.
దయచేసి వ్రాయండి: 27/33, నరీన్‌దాస్ మాస్టర్ రోడ్, బొంబాయి 400 023

అమోదిత డీలర్లు:

మెసర్స్: జనతా మిల్ స్టోర్స్ వానపట్లవన్, రేబరోడ్, నిజామాబాద్; మెసర్స్: రవీంద్ర అండ్ రవీంద్ర, సేషన్‌రోడ్, భువనగిరి (నల్గొండ జిల్లా); మెసర్స్: వెంకటరమణ ఇంజనీరింగ్ ఏజన్సీస్, రామబజార్, జగిత్యాల (కరీంనగర్ జిల్లా); మెసర్స్: గిరి స్టోర్స్, గాంధి చౌక్, హిందూపూర్.



గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

మెదడు, శరీరంలోని అణుకోశములకు శక్తి అందుబాటులోకి.
ఈ శక్తి విడుదలకి గ్లూకోస్ ద్వారా మాత్రమే అవ్వడం అవుతుంది.
అత్యవసర అవ్యక్త గ్లూకోస్‌ను గ్లాక్సోస్-డి ద్వారా శక్తి చేసుకుని, తక్షణ శారీరకమైన మేధక కార్యక్రమాలకు కూడా శారీరక శక్తి పుంజుకోండి. మరికరమైన గ్లూకోస్-డి పిల్లలో, యువతలో, కార్మికులో, క్రీడాకారులో తక్షణ శక్తికంతకు దానికి తీసుకోవచ్చును.

శక్తిని నిమిషాల్లో శక్తివంతం చేస్తుంది.

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

U-FOAM

విలాసానికి యు-ఫోమ్ ఉత్పత్తులు
ప్రత్యేక ఎగ్జిబిషన్ ధరలు
15—30% తక్కువ

పాప్యులర్ మ్యాట్రెస్ —	285.00
అంతా మ్యాట్రెస్ —	340.00
బ్రావెలింగ్ కిట్ —	105.00
జీరో (ఫీల్ మెంట్) —	85.00
దిండు .—	
లార్జ్ కవర్ —	23.00
అనీకవర్ —	20.00
మీడియం కవర్ —	17.00
అనీకవర్ —	15.00

అన్నిసైజుల్లో రూ: 10/-లనుండి పూర్తి ఫోమ్ కుషన్స్
ఇవి ఎగ్జిబిషన్ ప్రత్యేక అవార్డ్
ఈ ధరలు 10.2.1976 వరకు వుంటాయి.
నేరే యు-ఫోమ్ స్టాల్‌కు వెళ్ళండి:
డీలర్: ఇండస్ట్రియల్ సర్వీసెస్ కంబైన్స్
125, ఎమ్. జి. రోడ్, సికింద్రాబాద్.
యు-ఫోమ్-లభించే పాలీఫోమ్ ఫోమ్

U-FOAM

కాకతీయుల కుల మేమిటి

(3వ పేజీ తరువాయి)

సంగ్రామమున అనపోత, మాదా నాయకులు కాపయ నాయకుని సంహరించి వైచిరి. ఓవుపర యుద్ధానంతరము తెలంగాణ ప్రాంతము, పశ్చిమాంధ్ర ప్రాంతమును, రేచర్ల నాయకులు తైవసము చేసికొని, రాచకొండ రాజ్యమును స్థాపించిరి. యిట్లర్థమైన చరిత్ర యిట్లుండగా, శ్రీరంగారావు తమ గ్రంథమున 85వ పుటలో, "హిందూ రాజ్య వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుమని సింగమ నాయకుడు అతని కుమారులు, బహమనీ సుల్తానును ప్రోత్సాహపరిచి" నట్లు రచించిరి. ఇట్లే 102వ పుటలో "కాపయ నాయకుడు తనకు లోపడిన ఈ రేచర్ల నాయకులను జయించి వారి పంచమాంగిదళ చర్యలను అణిచివేయవలెనని తలంచి యుండవచ్చు"నని కాపయనాయకుడు సింగమ నాయకుని పిల్లలమర్రి ప్రాంతమును ఆక్రమించుటకు పౌనర్విన యుద్ధమును సమర్థించుచూ శ్రీరంగారావు వ్రాయుట అసంగతముగనున్నది.

స్పష్టమగు కారణమును పురస్కరించుకొని చరిత్రజ్ఞులు ఒక నిర్ణయమును చేయవలెను. మొదటి సింగమ నాయకుడు, అనపోత నాయకుడు, మునుమూరి కాపయ నాయకులలో శత్రుత్వమును వహించియుండుటను గ్రహించి, బహమనీ సుల్తానులో కాపయ నాయకునికున్న వైదుధ్యమును పురస్కరించుకొని, సింగమ నాయక అనపోత నాయకులు బహమనీ సుల్తానులో స్నేహమును పాటించియుండునని ప్రాజ్ఞులైన చరిత్రజ్ఞులూహించుట సముచితముకాదు. సింగమ నాయక అనపోత నాయకులు, కాపయ నాయకునితో చేసిన ఏయుద్ధమునందైనను సింగమ నాయక అనపోత నాయకులకు బహమనీ సుల్తాను సాయము చేసినట్లు చెప్పుటకు ఏవిధమైన సాక్ష్యాధారముకూడలేదు.

మొదటి సింగమ నాయకుడు పెన్నవ నాయకుడు. ఏనమ నాయకుడు, అను ఇరువురు సోదరులు కలరు. వీరాగ్రణియగు ఏనమ నాయకునకు వీర గుడువని బిరుదుకలదు.

వీరుండా ఏనమస్వర్గీ విజుడతులు
దుజాపిక్రమ న్యకర్కృతాన్య
స్పారుండై మద్యగన్న ప్రముఖ
నృపతులన్ బ్రాణము ల్పాపిహెచ్చెన్,
దోరాజన్ బద్ధవార్ దుని మె తురకలంధోలి తత్పేన్యరాజి
మోరాజ్ దాటిచెల్లన్ గొంధలమ
పురిన్ మెటికాకోటి దెచ్చెన్.

ఈ పద్యమువలన కొలనులమ గ్రామముకడ రేచర్ల ఏనమనాయకుడు యవన సైన్యమును జయించినట్లు తెలియుచున్నది.

"నీవు తరిమినపోటును నిల్వలేక
సొరిది సురదాను రాజులు
సొంపు దప్పి
యోట మందిరి సింధూరి కోటబెట
సన్నుతిన్ధార రాయ రావన్న
పోర"అను

ఈ పద్యమునుబట్టి సింగమ నాయకుని కుమారుడగు అనపోతానాయకుడు సింధూరి కోట జయించిన సుల్తానును ఓడించినట్లు స్పష్టముగదా! ఇట్లే "ఆంధ్రదేశమునకర్థర యవనులనే రాజకిరీటధారి వెలియరి కిరియయ్యె" అని అనపోత నాయకుని తమ్ముడగు మాదా నాయకుడు వర్ణింపబడినాడు. పైన పేర్కొనబడిన పద్యములనుబట్టి రేచర్ల ఏనమనాయకుడు, అనపోత నాయకుడు, మాదానాయకుడు, యవనులతో వివిధ సంగ్రామములు పౌనర్విన సుస్పష్టమగుచుండగా, రేచర్ల నాయకులు యవనులతో మైత్రి నెఱపి కాపయ నాయకుని అంతమొందించుటకు పంచమాంగ దళ చర్యలు ఒనర్చిరని శ్రీరంగారావు వ్రాయుట శోచనీయము.

ఢిల్లీ సుల్తానును తిరుగుబాటుచేసిన అల్లాఉద్దీన్ హసన్‌షాకు సాయమందించి, ప్రప్రథమముగ దక్షిణా పథమున బహమనీ రాజ్యము స్థాపింపబడుటకు మూలకారణమై, కడకు బహమనీ సుల్తానుచే ఓడింపబడి, సంధి చేసికొని, కప్పము చెల్లించుటకు అంగీకరించిన కాపయ నాయకుని చర్యలను సమర్థించుటకు శ్రీరంగారావు ఎంతయో ప్రయాసపడిరి. కాని హేతువులు లేకపోయినను, బహమనీ సుల్తానులో మైత్రి నెఱపి, కాపయ నాయకుని అంతమొందించుటకు పంచమాంగ దళచర్యలు పౌనర్విరని, రేచర్ల నాయకులను విమర్శించిన శ్రీరంగారావు దృష్టిని ప్రాజ్ఞులు తెలిసికొందరు గాం!

కాపయనాయకుని భీమవరమునకిత సంహరించివైచిన తర్వాత బహమనీ సుల్తాను ఆధిపత్యమును అంగీకరించి ఓరుగల్లు రాజ్యాధిపతిగా అనపోత నాయకుడు స్వయముగ ప్రకటించుకొనెను.అని శ్రీరంగారావు రచించిరి. రేచర్ల నాయకులు బహమనీ సుల్తాను యొక్క సామంతులుగా రాజ్యము చేసిరని గ్రంథకర్తగారిఅభిప్రాయము కాబోలు. ఇట్లు భావించుట అవిచార మూలకము. రేచర్ల నాయకులు ఎన్నడును బహమనీసుల్తానుల సామంతులు కానేకారు. భీమవరము యుద్ధమున విజయము పొందిన రేచర్ల అనపోత నాయకుడు స్వతంత్రమగు రాచకొండ రాజ్యమును స్థాపించెను. ఈ రాచకొండ-దేవరకొండ ప్రభువులు దాదాపు నూటపదిహేను సంవత్సరములు సంస్కృతాంధ్ర సాహిత్యములను పోషించి, కాకతీయ నిరతులై భారతీయ ధర్మమును ఆంధ్ర సంస్కృతిని పరిరక్షించి చరితార్థులైరి రాచకొండ ప్రభువులకు,బహమనీ సుల్తానులకు మధ్య అనేక సంగ్రామములు కూడ జరిగినవి, పైని నే నుదాహరించిన పద్యములనుబట్టి రేచర్ల అనపోత నాయకుడు, మాదా నాయకులు యవనాధిపతులతో యుద్ధములు చేసినట్లు స్పష్టమగు చున్నదిగదా! ఇట్లే క్రీ. శ. 1417లో విజయనగరాధీశుడగు మొదటి దేవరాయలకు - బహమనీ సుల్తానగు పిరోజీషాకు పానుగంటికత జరిగిన యుద్ధమున దేవరాయలకు సహాయముగ నిలచి యుద్ధముచేసి పిరోజీషా ఓడిపోవుటకు సుమారాన్నపోతానాయకుడు ప్రబల కారణమయ్యెను. కుమారాన్నపోతానాయకుని తమ్ముడగు సింగయ మాధవేంద్రుడు బహమనీ సుల్తానగు అహమ్మదుషాను నిర్మూలించుటకు విజయనగర ప్రభువుల కనేక విధముల సాయము చేసెను. కొండవీటి ప్రభువగు పెదకోటి వేమారెడ్డి పిరోజీషా సాయముతో దేవరకొండ పెకి సంధెత్తి వెళ్లి రేచర్ల పినవేమగిరిని సంహరించివైచెను. ఇట్లు రాచకొండ దేవరకొండ ప్రభువులు అగు రేచర్ల నాయకులు బహమనీ సుల్తానులను మాటోడ్కి నిలచి అనేక సంగ్రామములు చేసినట్లు రాచకొండ-దేవరకొండ రాజ్యముల చరిత్ర ఉగిడించుచుండగా రేచర్ల నాయకులను బహమనీ సుల్తానుల సామంతులుగా తమ గ్రంథమున చిత్రీకరించుటకు శ్రీరంగారావు ప్రయత్నించుట చింత్యము! క్రీ. శ. 1475 సంవత్సరమున మాత్రము రాచకొండ ప్రభువులు బహమనీ సుల్తానుల నెదిరించి నిలువలేని స్థితిలోనికి వచ్చి విజయనగర చక్రవర్తులకు సామంతులైరి.

ముస్లిముల అధికారమును అంగీకరించుటయే మహమ్మదీయ, ఫ్రెంచి, బ్రిటిషు యుగములలో తీరాంధ్ర ప్రాంతమునందు, తెలంగాణా మధ్యప్రాంతము నందు, పద్మనాయక సంస్థానముల అరుదశతాబ్దుల యునికికి కారణము. అని శ్రీరంగారావు సెలవిచ్చిరి. ఆంధ్ర దేశమందు క్రీ. శ. 1948 వఱకు ఉన్న సంస్థానము లన్నియు కేవలము పద్మనాయకులవే కావు. క్రీ. శ. 1774 సంవత్సరమునకు పూర్వము నుండియు తీరాంధ్ర ప్రాంతమున పద్మనాయకులకు, క్షత్రియులకు, సంస్థానములు కలవు. తెలంగాణా ప్రాంతమందు కూడ పద్మనాయకులకు, రెడ్డి కులీనులకు కొన్ని ప్రాచీన సంస్థానములున్నవి. తీరాంధ్రమునందు వానిరెడ్డి రామన్నగారు ఆర్జించిన ముడిగాను. చింతపల్లి సంస్థానము, యార్లగడ్డ కోదండరాంగారు ఆర్జించిన దేవరకోట లింగగిరి సంస్థానములు కమ్మవారివే. ఇట్లే బ్రాహ్మణులకు, కాపువారికి కూడ కొన్ని సంస్థానములు తెనుగు దేశమందు గలవు. ఈ వివరణమును బట్టి ఆంధ్ర దేశమందు పద్మనాయకులకు, క్షత్రియులకు, రెడ్డికులీనులకు, కమ్మవారికి, బ్రాహ్మణులకు, కాపువారికి, సంస్థానములున్నట్లు సుస్పష్టము. మహమ్మదీయ ప్రభువులచే నీయబడిన నల్లపల్లి సంస్థానము, చింతపల్లి సంస్థానము, కమ్మవారివే కదా! ఆలువంటప్పుడు మహమ్మదీయుల అధికారమును అంగీకరించుట చేత పద్మనాయకుల సంస్థానములు మాత్రమే తెనుగు దేశమున విలసిల్లినట్లు శ్రీరంగారావుగారు వ్రాయుట అసత్యము కాదా?

శ్రీ యస్. జి. రంగారావు రచించిన "కాకతీయ నాయకులు" అను గ్రంథమున చారిత్రక విరుద్ధాంశములు ఇంకను చాల కలవు, వ్యాసవిస్తర భీతిచే వాటిని నేను విమర్శింపకయే వదలివైచితిని.

వెలుగు కోసం

(8వ పేజీ తరువాయి)

అన్న పిలుపు నూటిగా హృదయానికి తాకింది రమకు. తన జీవితంలో ఇంత నిర్మలమైన మనస్సులో యింత ఆప్యాయంగా 'అక్కా'అని యిలాంటి ప్రేమామృతం కురిపించిన వాళ్లులేరు. ఈ పిల్లవాడు అక్కా అనడంతో తానెంతో ఎత్తుకు ఎదిగినట్లనిపించింది. విశ్వమంత పెద్ద గుండెతో తన గౌరవం నిలబెట్టిన యీ చిన్నతమ్ముడి హృదయానికి హత్తుకోవాలనిపించింది. వెంటనే వీళు అక్కలెంతమందిరాఅంది అనుమానంగా. అమ్మ నాయనలకు నేనొక్కర్తే అన్నాడు గోపాల్. రమ హృదయం గంతు లేసింది. లోపలికిరా తమ్ముడూ అంది.

ప్రేమకు కరువైన ఇద్దరు దుఃఖితులు ఒకరి నొకరు తోడయ్యారు. అక్క ప్రేమకు అలమటించే గోపాల్‌కు పెన్నిధి కాళ్ళముందు దొరికినట్లయింది. "మీ కానా విధి ఎందుకు పోయినావక్కా" అన్నాడు. తూర్పుని గోపాల్ జరిగింది చెప్పింది. అతను కాదక్కా ఎం. ఎల్. ఎ. నర్సింహారెడ్డిగారు ఆనలు ఎం.ఎల్.ఎ అయిన బాల మంచివారు. స్త్రీలపట్ల గౌరవమున్న వ్యక్తి. వీరు ఎక్స్ అంటే గతంలో ఎం. ఎల్. ఎ. అన్నాడు గోపాలి. "అలాగా! నీకివన్నీ ఎలా తెల్సు తమ్ముడూ"అంది రమ కుతూహలంగా. నేను ఇక్కడ కాలేజీలోనే చదువుతా నక్కా మాకు రాజకీయాలన్నీ తెలుసు. అన్నాడు తిరిగి నీవేం చదివావక్కా అన్నాడు "చిన్నప్పుడు సోమ కథలు, కమల చదివాక్కా శరత్ కథలు చదివాను. నాకు చదువు పుస్తకాలు బొత్తిగా అర్థం కాలేదు తమ్ముడూ, ముఖం చిట్లించుకు చెప్పింది రమ. "నీకు రంగనాయకమ్మ పుస్తకాలు తెస్తానక్కా అన్నాడు తెలుస్తుంది. అదవాళ్లు ఎట్లా వుండాలో మరీ యింత పిరికిగావుంటే పతనం కావడం తప్ప అభిమానంగా బతకలేవక్కా అన్నాడు. సాయంత్రం కరిగిన సంగతి కమలతో చెప్పింది. మరునాడు కమల ఆఫీసు నుండి వచ్చాక దేవుడిచ్చిన తమ్ముడు అని చూపించింది. అలాగా తనకు పుస్తకాలు తేవడం, చిట్టికి చిన్నికి చాక్‌లెటు తేవడం పిల్లల్ని బయటకు తీసుకెళ్ళడం చేస్తున్నాడు. అప్పుడప్పుడూ తన స్నేహితుల్తో వచ్చి మా అక్కా నా మేన కోడళ్ళు అని పరిచయం చేసేవాడు. రమకి పుండు కొత్త జీవితం నవ చైతన్యం వచ్చింది అప్యాయతలలో ఉక్కిరి బిక్కిరవుతుంది. తనూ ఒక మనిషేనని తనను ఆప్యాయంగా చూసేవాళ్ళు-గౌరవించే వాళ్ళు తన మాటకు విలువిచ్చి వినేవారున్నారని నమ్మకం కలుగుతోంది. ఇంత వరకూ ఏదో వెలివేసినట్లూ దిగులుగా కేవలం అమ్మవాడి తప్ప వేరే స్థానం లేదనట్లు బాధపడే చిట్టి.చిన్నిలలో కూడ మార్పు కనిపిస్తోంది. మాకు నచ్చింది అంటే వెయ్యి జోళ్ళు లు వెలుగుతున్నాయి. వాళ్ల మీదాలో. తను జీవితంలో బాధ పడాల్సింది మొగుడు లేడనే మాత్రమే కాదు. నేర్చుకోవాల్సింది-సాధించాల్సింది ఎంతో-ఎంతో ఉంది. ఇంతవరకూ ఒక పరిధిలో గిరిగీసి కూచోబెట్టింది సమాజం. అయిదుగురిలో తను మరింత ముడుచుకు పోయింది. తను లేచి నిలబడాలి. ఈ గీత దాటి బయటపడాలి.

సాయంత్రం గోపాల్ చిట్టికి-చిన్నికి పలుకలు-పలపాలు-చాక్‌లెట్లు తెచ్చాడు. పిల్లలంతా కేరింతలు కొడుతున్నారు. రమ ఆనందరాన్ని మరింత సంబరంగా చూస్తుంది. విడుగుపడినట్లు 'రమా' అన్న పిలుపులకి త్రుళ్లిపడి చూసింది రమ. రాంబాబు ప్రళయ కాల రుద్రునిలా-గుమ్మంలో లొట్రంగా ఊగిపోతూ నిలబడ్డాడు. "వీదేనా- ఆర్యోకర్ వెధవ. ఊరంతా గుప్పుమంటుంది. ఏరా. ఈ కాలేజీ పోరలంతా యిక్కడికి తెచ్చి వార్న టానికి యిది. సానికొంపరా- అంటూ కాలిబాటు తీసి కొట్టడం మొదలు పెట్టాడు. అడ్డుపడిన రమను కొట్టాడు. రమకు ఆ దెబ్బలకు కోపవచ్చింది. స్పృహ తప్పుతున్నా బాధలోనే "తమ్ముడిని కొట్టకన్నయ్యా!" అంటూనే ఒరిగి పోయింది. ఆఫీసునుండి వచ్చిన కమల పొలుమంది. మద్యకు వెళ్ళి దెబ్బలతో కమలిపోయిన గోపాల్‌ను విడిపించి నువ్వు ఇంటికి పో. బాబు అని పంపేసింది. రమను పిల్లల సహాయంతో మంచంమీద పండబెట్టింది. "నన్నే నీడ విరగడవుతుంది. పేరుప్రతిష్ఠలేవి బ్రతుకెందుకు. మొగుడొదిలేసాడన్నదానికే సగం క్రుళ్లిదాల్చింది. కాలేజిపోరలతో యిక్కడికి-వకపకలూనూ- అసలా వాళ్ళెవరు మనింటికి రావడానికి. అరదిరి తెగింపకపోతే బయటికి రాళ్ళతో-అలా మాట్లాడుతుందా- మున్సబ్ రామిరెడ్డి చెప్పారు. ఆడపిల్లలస్కూల్లో టీచర్ కూడా చెప్పింది. అతని కొడుకు యీమె తమ్ముడుకూడా ఇక్కడికి వచ్చాడట. 'ఛూ' లోపలికి వెళ్లిపోయాడు రాంబాబు. కమల కార్చిన నీళ్లతో కండ్లు తెరచింది రమ. పిల్లల కంఠా రమ చుట్టుచేరిఅన్నా" 'అమ్మ' అంటూ ఏడుస్తున్నారు." ఇక రాలోపలికి' అంటూ వదిగంటలకు 'కమలను పిల్చారు రాంబాబు.

* * *

పదకొండు గంటలకి మళ్లీ మెలకువవచ్చింది రమకు. వళ్లంతా నుత్తెతో కొట్టినట్టునొప్పిగాఉంది. జ్వరంతో కళ్లు ఎర్రగా భగ్గుమంటున్నాయి. సాయంత్రం జరిగింది. ఒక్కొక్కటి స్మృతి పథంలోకి వచ్చాయి. పెళ్లి ఆవేశం ముంచుకొచ్చింది. మొగుడనే వాడినితీసుకొచ్చింది. రాంబాబు తన తప్పులేదు. ముందే పిచ్చి ఉన్నవాడు పారిపోయాడు. అందుకు తను బాధ్యురాలు కాదు. మరి ఎందుకు తనకు శిక్ష. అసలలాంటివాడిని రప్పు కట్టుకి తెచ్చిన రాంబాబుని శిక్షించాలి. ఆ నేరం తనపై రుద్ది. తన ఒంటరితనాన్ని ఆసరాగా తీసుకొని అనుభవించాలనుకొని, అవకాశం దొరకక తనపై నిందలు వేసే యీపురుషప్రపంచాన్ని యీ సమాజాన్ని శిక్షించాలి. 'నేరస్థులు మీరే - నేను కాదు' ఎలుగెత్తి అరవాలనుకొంది రమ. కాని నోట మాట రాలేదు. తనవల్ల ఆమాయకులు, కమలకు గోపాల్‌కు శిక్ష. ఈ నరకంలో యీ ఇరుకు గోడలో, ఇంత సంక్షోభిత వాతావరణంలో తను బ్రతుక లేదు. తను భరించిన యీ బాధంతా నిజమైన నేరస్థులు అనుభవించాలి. ఆ రోజు వస్తుంది.

బలమంతా కూడగట్టుకొని లేచింది రమనిద్రపోతున్న చిన్నిని ఒక చేతిమీద, చిట్టిని వీపుమీద వేసుకొంది. పెరటిలోవు తీసుకొని తూర్పుదిక్కు బయలుదేరింది. సూర్యుడు ఉదయిస్తుడని పెలుగు కనిపిస్తుందని - ఆశతో రమ.

Phone:- 62986

AGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYD-48

డ్రగ్గిస్టులకు ఉత్తేజకమైన ఔషధ వైద్యం

హస్త ప్రయోగం అంగం చిన్నది. అ-సర కాలమందు అసంతృప్తి. అక్కస్సిస్టము నపుంసకత్వము హార్మోనియా వర్ధన్యాలు. పోట్టద్వారా కూడా వైద్యం చేయబడును. పరిటీజం (బుద్ధి) మూర్ఛ వ్యాధులు అపరేషన్ లేకుండా రండి డా॥ దేవరాజ్ పోస్ట్:1551. మార్కాడీగుడి వద్ద తెనారి ప్రాంతి 9.ఓ. శివాజీ స్ట్రీట్ మద్రాస్-17

తాజా డ్రెస్డ్ చికెన్

కోడిమాంసం రు. 8.00 కిలోకు
బ్రాయిలర్‌మాంసం రు. 10.00 కిలోకు
కంట్రీ మాంసం రు. 10.00 కిలోకు
కోడిగ్రుడ్డు 30న.పై ఒక్కొక్కటి
కంట్రీగ్రుడ్డు 36 న.పై ఒక్కొక్కటి

సంప్రదించండి:
జామే తజ్రాన్ ముర్గియన్
మొఘంజాహి మార్కెట్, హైదరాబాద్
ఫోను: 51356

(Khan & Sons)

చిట్ టెండర్ ప్రకటన

నెం. 27/ఎస్ఇ/ఎంసిఎల్/75-76
తేది 26-12-1975వ సవరణ నెం. 2

పై తెల్పిన టెండరు ప్రకటనకు పాక్షిక మార్పును పురస్కరించుకొని టెండర్లు క్రింది మార్పును గమనించవలసినదిగా కోరడమైనది.

అంశము నెం. 1లో మలక్‌పేట బ్రాంచ్ లెక్కింపుల్ వద్ద బ్రాన్చ్ కాపీ అయములు, వర్క్‌షాపులు, రీయు మోటైల్స్ స్టోర్స్ మరియు కొరిం యూనుల నిర్మాణ పని రద్దు యిది.

అంశము నెం. 7లో అశోకనగర్ కాలనీ నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలనీవరకు సి సి రోడ్ వేసే పని రద్దు చేయబడినది.

8. అంశము నెం. 5లో బంజారాహిల్సులో రోడ్ నెం. 2 వద్ద అస్ఫాల్టింగ్‌కు దరావతు పైకంను రు. 7,500/-గా చదువుకొనవలెను. మరియు టెండరు ప్రకటనలో అంశము నెం. 5కు టెండరు చేయుటకు మూడు మరియు పైగా తరగతి కంట్రాక్టర్లు అర్హులు.

సవరణ నెం. 1 నుండి 2 వరకు మినహా మిగిలిన టెండర్ల జాబితా ఎప్పటివలే వుంటుందని టెండర్లు గమనించవలెను.

సూపరింటెండింగ్ ఇంజనీరు
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్



గ్లైకోడిన్ వలె దగ్గులను కొట్టవేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థలాలలో—అనగా మెదడు, గొంతు, కొమ్ము ఉపవిభిత్తులలో—ఎదుర్కొని శీఘ్రమే ఉపశమనాన్ని యిస్తుంది.

100,000



కృష్ణా గ్రూప్

అద్భుతమైన 45 మాసముల ప్లాను

ప్రతిమాసం ఎలా పని చేస్తుందో చూడండి

కృష్ణా గ్రూప్ 45 మాసముల పొదుపుపథకం. ఈ కాలంలో మొదటి మాసమునుండి 45 మాసముల వరకు క్రమబద్ధంగా 45 బ్రాంచీలు ఉంటాయి.
మొదటి మాసం రు. 23/- తరువాత 20 మాసాలు రు. 20/- రెండవ మరియు రు. 10- కట్టారు. తక్కువ మీద వెంటనే రు. 433/- (రు. 23/- తగించుకుని) పొందిగా కట్టక పర్యవసానాలు మాకు వదిలివేయండి.
మీరు మీ అర్హతలను మీ కోరికలో గాని లేక మీకుటుంబములోని వారి పేరులో గాని సైన్యర్ల పేరులో సైన్ తెరవక తప్పదు. మీరు ఎన్ని స్కీము బుక్కులు సైన్ కొనుక్కోవచ్చును. అప్పుడు క్రిష్ణాగ్రూప్ బ్రాంచ్ కి వెళ్లి సైన్ చేయగానే వారంలోపల మీకు బిల్లు వస్తుంది.
నమ్మకంగా చేరగానే ప్రతి నమ్మకానికి ఒక బ్యాంక్ బ్యాంక్ తరువాత అప్పు అవుతుంది.

ప్రత్యేక సదుపాయం
నెల ప్రారంభంలో స్కీము కొనుగోలు చేయాలి అంటే ఏలాంటి ప్రాసీజర్ అవసరం లేకుండానే రు. 70/- ప్రత్యేక లోనుగా లభిస్తుంది.
మొత్తం రు 17,50,000/-

ప్రత్యేక సదుపాయం
1. మీరు మొత్తం పొదుపు రు. 433/- లేక 10 నాలుగాలు అనగా రు. 200/- లేక 5 నాలుగాలు అనగా రు. 100/- వెంటనే కట్టండి.

మీ పథకంలో పైన పైలు
రు. 1,00,000/-లు పైన పథకం రు. 50,000/-లు పైన పథకం రు. 25,000/-లు పైన పథకం రు. 10,000/-లు పైన పథకం
కంటే కాకుండా ఇంకా ఎప్పుడు 10,000/-పైన పైలు

మీకు కలిగే లాభం
1. రు. 23/- మొత్తం పొదుపు రు. 433/- చెల్లించిన మీకు
2. రు. 12/- 10 నాలుగాలు రు. 200/- చెల్లించిన మీకు
3. రు. 5/- 5 నాలుగాలు రు. 100/- చెల్లించిన మీకు
పై మొత్తములు నం. 1, 2, 3, లో మాకు వదలగా కూడా గాని మీకు అంతకు మరి బోనస్ పైకములు మాకు మరి ఆఫర్, సోపల్ ఆఫర్, డిమాండ్ డ్రాఫ్ట్, కరెంటు, మరి ఆఫర్, లేక పొందిన పెట్టి- దూరంలో క్రిష్ణాగ్రూప్ కంటే వద్దకు.





ఏ మేనేజర్, గుంటూరు పేలింగ్,
518, కంకాళమ్మ రోడ్ హైదరాబాద్ 400 002
నేను పూర్తి చెల్లింపు గా రు.—లేక 10 నాలుగాలు గా రు.—లేక 5 నాలుగాలు గా రు, కూపనులో సంతకాన్నాను. నేను చేసి సంతకాలుతో పాటు పోస్టు ఆఫీసు ఆఫీసు ఉంటుంది.
పేరు
చిరునామా
AB

అన్నయ్య అంటాడు- సాతే మాల్టెక్స్ చాలా రుచిగలవి అని
వాటిలో మాల్ట్ ఉందిగనుక!

రుచిగా ఉండే పసందైన మాల్టెక్స్ బిస్కట్లు
పిల్లానికి తెలిసి. ఎన్ని తిన్నా ఇంకా మరీ మరీ తినాలని పిస్తాయి. వాటిలో మాల్ట్ వలన.
కాబట్టి ఇవ్వటానికి ఆరోగ్యకరమైన పౌష్టికాలే కాక ఇంటి కొరకు విడిగా దొరుకుతాయి!
ఐ.ఎస్.ఐ. సీలుతో మాల్టెక్స్ బిస్కట్లు నాణ్యత ధృవపరుచబడిన బిస్కట్లు.



Hamro SBC 57 TEL